

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 4 జనవరి 2025 17 పేజీలు



## విద్యతోనే అభివృద్ధి సాధ్యం

- సావిత్రిబాయి పూలే పోరాటం, త్యాగాలు మరువలేనివి
- కలెక్టర్ పమేలా సత్పతి
- ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యమని నమ్మి.. దేశంలో బాలికలకు పాఠశాలలు ఏర్పాటు చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సావిత్రీబాయి పూలే జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, అదనపు (మిగతా 2లో)

### ఆంక్షలు లేకుండా రైతుకు భరోసా కల్పించడమే

# ప్రభుత్వ లక్ష్యం

- సాగు చేసే రైతులకు రైతుబంధు అమలు
- 2లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తుంది
- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి

**సూర్యరాయికల్** 2లో



### గ్రామాలను అనుసంధానం చేస్తూ

# రోడ్ల విస్తరణ

- మాట ప్రకారం సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**సూర్య-పెద్దపల్లి రూరల్**

అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు తెలిపారు. పెద్దపల్లి మండలం కాపులపల్లి నుండి గోపయ్యపల్లి (మిగతా 2లో)

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ ను శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ లోని విద్యార్థుల వసతి గదులు, ఆవరణ, పరిసరాలు, స్టోర్ రూం, (మిగతా 2లో)

## ఆపరేషన్ స్మైల్ - 11 విజయవంతం చేద్దాం

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం
- బాలకార్మికులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం అందించండి

2లో

**సూర్య రాజన్న సిరిసిల్ల**



### విమర్శలు మానుకుని రోళ్ళవాగు

# ప్రాజెక్టు పనులు పూర్తి చేయండి



- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య జగిత్యాల**

రోళ్లవాగు ప్రాజెక్టు పనులు పూర్తిచేసి రైతులకు నీళ్లు ఇచ్చే ఏర్పాటు చేయండి కానీ అడ్డమైన విమర్శలు (మిగతా 2లో)

# ఆపరేషన్ స్మైల్ - 11 విజయవంతం చేద్దాం

## - చిన్న పిల్లలతో వెట్టిచాకిరి  చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
జనవరి 1 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ - 11ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,అదనపు ఎస్పీ చంద్రయ్యలతో కలిసి ఆయన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ -11 లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు.ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని పేర్కొన్నారు.క్షణికావేషంలో పిల్లలు చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని, దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు ప్రమాదకర పనులను పిల్లలతో చేయిస్తూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్నారు. పిల్లలతో పనులు చేయిస్తున్న వారిని గుర్తించి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,గత సంవత్సరం నిర్వహించిన ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ లో 21 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తప్పిపోయిన పిల్లలను 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వ గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడం ద్వారా తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలన్నారు. బిక్షాటన చేస్తున్న వారిని, బాలకార్మికుల గుర్తించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు 1098,112 పై విస్తృత ప్రచారం చేయాలని ఎస్పీ సూచించారు. సిరిసిల్ల, వేములవాడ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇటుక బట్టి లు,వివిధ రకాల పరిశ్రమలు,బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి కొత్త జీవితాన్ని ఇవ్వాలన్నారు.ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి లేదా పోలీస్ లకు సమాచారం తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్, సి డబ్ల్యూ సి చైర్మన్, డిఎం అండ్ హెచ్ఓ రజిత, ఎస్.ఐ రమేష్,షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విమర్శలు మానుకుని రోళ్ళవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేయటం వల్ల రైతుల పొలాల్లో నీళ్ళు రావు, మీరు మంచి వారై పోరు అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి సారంగాపూర్ మండలంలోని రోళ్ళవాగు ప్రాజెక్టు ఆధునీకరించడానికి 2016 లో అప్పటి ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావు, ఎంపీ కవిత,జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు పునరుద్ధరణ చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రోళ్ళవాగు ప్రాజెక్టు ఆధునీకరణ ద్వారా సారంగాపూర్, బీర్ పూర్, ధర్మపురిలో దాదాపు 17 వేల ఎకరాలకు కొత్త ఆయకట్టుకు సాగునీరు అందుతాయని తెలిపారు. గత ప్రభుత్వాలు కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు దాదాపు 40 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందిం చాలని ఏనాడూ ఆలోచన లేదు. ఈ ప్రాంతం నుండి పలు మార్లు ఎమ్మెల్యేగా, మంత్రులుగా ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక తర్వాతనే గోదావరి ఒడ్డు పొడవునా అనేక లిఫ్టు, ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగిత్యాల నియోజక వర్గంలోని కమ్ము నూరు,మంగెల, బోర్నపల్లి, ధర్మపురి నియోజకవర్గం లో ఆరెపెల్లి నుండి మొదలుకొని వెల్గటూర్ మండలం ముత్తునూరు వరకు 14 లిఫ్టులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లిఫ్టులు రోళ్ళవాగు ప్రాజెక్టు ద్వారా దాదాపు 1 లక్ష ఎకరాలకు నీరు అందించే ఏర్పాటు జరిగిందని తెలిపారు.వంద కోట్ల రూపాయల వ్యయం తో ఈ ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని చేసిన గొప్ప కార్యక్రమం, 2016 లో ఈ ప్రాజెక్టు ప్రారంభించారు.పావు టిఎంసి నుండి 1 టిఎంసి వరకు దీని సామర్థ్యాన్ని పెంచడం జరిగింది. పెంచడం ద్వారా దాదాపు 17 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీటిని అందించడం జరిగిందని వివరించారు. 2016 లో ప్రాజెక్టు వ్యయం 60 కోట్ల నుండి 136 కోట్లకు పెరిగింది. అలాగే ఫౌండేషన్ డెప్త్ కూడ పెరిగింది. జి ఎస్టీ 5% నుండి 18% పెరిగింది. ల్యాండ్ అక్యువేషన్ ధర కూడా పెరిగింది.మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరిలో నీళ్లు వదలండి, రైతులు బతికి పోతారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్, డిసియంయస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యం రావు, చైర్మన్ మాధవ రావు, సారంగాపూర్ బి ఆర్ యస్ మండల అధ్యక్షుడు తెలు రాజు, పడ గేలా గంగా రెడ్డి, ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, మాజీ జిల్లా మనిటరింగ్ కమిటీ మెంబర్ ఎండబెట్ల ప్రసాద్, ఆనంతుల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంక్షలు లేకుండా రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్య,రాయికల్1**
ఆంక్షలు లేకుండా రైతుకు భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని,రైతన్నలకు అండగా నిలుస్తున్నది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల లోపల ఎన్నికల లబ్ధి పొందే ఆలోచనతోనే బిఆర్ఎస్ 201 జీవోను పక్కనపెట్టి,సాగుకు సంబంధం లేకుండా గుట్టలకు, పుట్టలకు సాగుకు సౌలభ్యంగా లేని భూములకు లే అవుట్ చేసి ఇండ్లు నిర్మాణం చేసిన స్థలాలకు రైతుబంధు ఇచ్చారు అని ఆయన అన్నారు. వాస్తవంగా రైతుబంధు లక్ష్యం అనేది రైతుకు పెట్టుబడి రూపకంగా సహాయం చేయాలనే బావన తోని రూపొందించడం జరిగిందని,గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీలను తొలగించి,నగదు రూపాన రైతుకు పెట్టుబడి సమకూర్చాలని జీవో ఉత్తర్వులు జారీ చేసి, ఎన్నికలు రావడంతో 4 వేల నుండి 5 వేలకు పెంచడం సాగుకు సంబంధం లేకుండా ఉన్న భూమికి పెట్టుబడి సహాయం అందించి బిఆర్ఎస్ లబ్ధి పొందిందన్నారు.ప్రభుత్వ నిధులు ఏవైనా అర్హతకు అనుగుణంగా సక్రమంగా వినియోగప డాలన్నారు.2023 శాసన సభ ఎన్నికల సందర్భంగా బీజేపీ కానీ బిఆర్ఎస్ కానీ ఏ రాజకీయ పార్టీ కూడా రైతుకు రుణమాఫీ చేయాలని సంకల్పించలేదని,కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతుకు రుణమాఫీ చేస్తాం అని,2 లక్షల వరకు దానితో పాటుగా రైతు భరోసా సాగు చేసే రైతుకు 7,500 రూపాయలు పంటకు ఇస్తాం అని సంకల్పించి నేడు ఆచరిస్తుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అప్పుల ఊబిలో నుంచి బయటకు తీసుకురావాలని ఈ ఆలోచన చేసిందన్నారు.రైతు భరోసా పై క్యాబినేట్ చర్చ జరుగుతుందని,ఎలాంటి ఆంక్షలు లేకుండా సాగుచేసే భూమికి మాత్రమే రైతు భరోసా ఇచ్చే విదంగా చర్చ జరుగుతున్నట్టు పత్రికలో చూసాను అని,త్వరలోనే తెలుస్తుంది అన్నారు. మండలంలోని బోర్నపల్లి జగన్నాథ్ పూర్ మధ్య వంతెన గురించి గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాను అని,వారు శాఖ పరంగా నివేదిక తెప్పించు కున్నారని, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ముందు కేవలం వంతెన కొరకు అంచనా వేస్తే 12.20 కోట్లు వచ్చిందని,అప్రోచ్ రోడ్ కూడా కలిపితే ఇంకొక 5 కోట్లు మొత్తం17.5 కోట్లకు ప్రభుత్వానికి 2024- 25 బడ్జెట్లో ప్రతిపాదన పెట్టారని,ఈ బడ్జెట్ లో బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన మంజూరు వస్తుంది అని అన్నారు. దేశంలో ఏ పార్టీ కూడా రెండు లక్షల రుణమాఫీ చేయలేదని కేవలం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిందన్నారు. రెండు లక్షల వరకు రైతులందరికీ కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రతిపక్షాలు రైతు భరోసా పట్ల రైతులకు ఆందోళన కలిగించే విధంగా మాట్లాడడం సరికాదని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పట్టణ అధ్యక్షులు మేకల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, పార్టీ నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి, బాపురపు నరసయ్య,జగదీశ్వర్ రెడ్డి, తలారి రాజేష్,నరసింహారెడ్డి,ఆంజనేయులు,రాకేష్ నాయక్,శాకీర్,మండ రమేష్, గంగారెడ్డి,బత్తిని నాగరాజు,సాగర్,భూమయ్య,రాజు యాదవ్,గంగాధర్,చిట్టి, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్ల విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

వరకు రూ. కోటితో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులను శుక్రవారం ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గ్రామాలను అనుసంధానం చేస్తూ రోడ్ల విస్తరణ చేస్తున్నామని అన్నారు. అంతర్గత రహదారులను అభివృద్ధి చేసి ప్రజా రవాణా మరింత మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం వానాకాలంలో సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ అదనంగా చెల్లించామని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రానున్న సంక్రాంతికి రైతులకు ఏడాదికి ఎకరాకు రూ. 15 వేలు రైతు భరోసా చెల్లిస్తామని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందన్నారు. గత 10ఏళ్ళ పాటు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టినా ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. పేదలు, రైతుల కోసం రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. రానున్న 4 ఏళ్ళ కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలుపుతానని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో పీఆర్ ఈఈ గిరీష్ బాబు, డిఈఈ శంకరయ్య, మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, విండో ఛైర్మన్లు చింతపండు సంపత్, మాదిరెడ్డి నర్సింహ రెడ్డి, నాయకులు ఎడెల్లి శంకర్, నూగిల్ల మల్లయ్య, గోపు శ్రీని వాస్,మందల సత్యనారాయణ రెడ్డి, కళబోయిన మహేందర్, యాంజాని మహేందర్ పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి (స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), ఇన్ చార్జి డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, ఇతర ఉన్నతాధికారులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అజ్ఞానమే మన శత్రువు అని విద్యావంతులుగా మారి ఆ శత్రువును తుద ముట్టించాలన్న పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆ రోజుల్లోనే స్త్రీలను చైతన్యపరిచి కుల వ్యవస్థ, బాల్యవివాహాలు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. ఆమె చేసిన పోరాటం, త్యాగాలతోనే ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వివరించారు.డీఈవో జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

కిచెన్ గదిని పరిశీలించారు.డిప్లొమా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడారు. రోజూ మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా అని ఆరా తీశారు. రానున్న పరీక్షలకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలని పేర్కొన్నారు. హాస్టల్ లో ఎందరు విద్యార్థులు ఉంటున్నారో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మీనారాయణను అడగగా, 97 మంది విద్యార్థులు ఉంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. నిత్యం విద్యార్థులతో ఆయా పాఠ్యాంశాలు చదివించాలని, రాయించాలని పేర్కొన్నారు.

# ఆర్ డి వో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల**



మెట్ పెల్లి ఆర్డిఓ కార్యాలయంని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం తనిఖీ చేసి రికార్డు గదులను పరిసరాలను పరిశీలించారు. ఉద్యోగులు ఎంత మంది ఉన్నారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయాన్ని సంబంధించిన రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు.అనంతరం కోర్టు కేసులు ధరణి దరఖాస్తులను పరిశీలించారు.ఆర్డీవో ఆఫీస్ కు వచ్చే అన్ని ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. అధికారులకు అందరు సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని చెప్పారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్,మండల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
శనివారం 4 జనవరి 2025


# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గణేష్ నగర్ లోని కార్మిక క్షేత్రంలో ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ మనోవికాస సదస్సు ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల చేనేత, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మిట్టకొల సాగర్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంవత్సరానికి రెండు చీరల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఆర్డర్లను త్వరలోనే ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందివ్వనుందని తెలిపారు. కార్మికులకు చేతి నిండా పని కల్పించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నదని,వస్త్ర పరిశ్రమను అభివృద్ధిలోకి తేవాలనే లక్ష్యంతో ప్రభుత్వం నూలు డిపోను ఏర్పాటు చేసిందని,వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో భాగంగానే పవర్ సబ్సిడీని కొనసాగిస్తుందని అన్నారు. త్రిఫ్ట్, నేతన్న భీమ, యార్న్ సబ్సిడీ లాంటి పథకాలు కార్మికులను ఉద్దేశించి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. ఇలాంటి పథకాల్లో ప్రతి కార్మికుడు చేరాలని కోరారు. మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించుకోవాలని, మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఏటువంటి మానసిక సమస్య ఎదురైనా ధైర్యం కోల్పోకుండా మైండ్ కేర్ సెంటర్లోని సైకాలజిస్ట్ పొన్నం చందర్‌ను సంప్రదించి పరిష్కరించుకోవాలని కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వస్త్ర పరిశ్రమ యజమానులు బండారి అశోక్, మంచే మల్లయ్య, బండారి వేణుగోపాల్, మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది వేముల అన్నపూర్ణ, బుర శ్రీమతి, రపెల్లి లత, కొండ ఉమ, కార్మికులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితునికి “ముదిరాజ్”సంఘం ఆర్థిక సహాయం

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తి కిషన్ కుమారుడు కీర్తి రాజు కీడ్నీలు చెడిపోయి అనారోగ్యంతో బాదపడుతుండగా ఆసుపత్రి ఖర్చులకై పెద్ద లింగాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎలవేణి రమేశ్,సంఘ సభ్యులు కలసి 50 వేలను సహాయంగా శుక్రవారం కీర్తి కీషన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేగుల బిక్షపతి,కీర్తి చిన్నమల్లయ్య,కొమ్ముల ఎల్లయ్య,కీర్తి రవి,కొమ్ముల పర్శరాములు,కొమ్ముల లచ్చయ్య,కీర్తి ముత్తయ్య,కీర్తి నారాయణ, మీసరగండ్ల అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య బోయినపల్లి**



క్రాంతిజ్యోతి సావిత్రి బాయి పూలే జయంతిని బోయినపల్లి మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాంకాళి తిరుపతి హాజరై మాట్లాడుతూ ఎనలేని కృషి చేసారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ ఇంచార్జ్ కట్ట రాజన్న, బోయినపల్లి సెక్టార్ ప్రెసిడెంట్ బొడ్డు రాజలింగం, బిఎస్పీ నాయకులు అలువాల అజయ్,కన్నం రాజు,చంద్రగిరి భాస్కర్, ఏడపెల్లి ఈశ్వర్, కొంకటి దిలీప్,పెగ్గెర్ల సురేష్,దాసరి జగన్, కన్నం సురేష్, అలవాల అంజయ్య తదితరులు ఉన్నారు.

## పెద్దూరు పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఎంపిహెచ్ఎస్ పెద్దూరు పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి, అధ్యాపక బృందం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి, ఆమె మహిళల చదువుల పట్ల తీసుకున్న చొరవని, చేసిన కృషిని ప్రోత్సహించిన విధానాన్ని కొనియాడుతూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవిని మహిళ ఉపాధ్యాయులు భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా, బైరీ వాణి శ్రీ కదార్ల కల్పన, నాగుల వీణలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, నందాల శంకర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకునికి మాజీ ఎమ్మెల్యే “రసమయి” పరమార్శ

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని తిప్పాపూర్ (గొల్లగుడిసెలు) గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు బొల్లవేణి రమేశ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ శుక్రవారం పరమార్శించి, ప్రగాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి,మండల బిఆర్ఏస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి,నాయకులు కేవిఎన్ రెడ్డి,చిలువేరి సంతోష్ రెడ్డి,రమేశ్,శ్రీనివాస్, మీసరగండ్ల అనీల్,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సావిత్రిబాయి పూలే జయంతిని సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమస్యల పరిష్కారం కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న దీక్ష శుక్రవారం 25వ రోజుకు చేరుకుంది. బాలికా సాధికారతలో భాగంగా నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినీలకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. బాలిక,మహిళలకు అండగా ఉండే ప్రభుత్వం అని చెబుతూ 25 రోజులుగా రోడ్డుపై మహిళలు న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే పరిష్కరించకుండా తాత్సారం చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంతన్న వెంటనే స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేస్తూ రెగ్యులర్ చేయాలని,అప్పటివరకు పే స్కేల్ అమలయ్యే విధంగా హామీ ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జాక్ విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## తొలితరం మహిళా ఉద్యమాకారిణి సావిత్రిబాయి పూలే

**సూర్య గంభీరావుపేట**



మహాత్మా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్య క్షుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతి పర్శ హన్మాండ్లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి ఇప్పటికైనా విగ్రహాల ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, ఉపాధ్యక్షులు ముచ్చ ఆనందం, పిట్ల నరసయ్య, నాయకులు పిట్ల నరసయ్య, జజ్జరి రమేష్, శివంది దేవయ్య, పెరిమెల్లి రమేష్, పాల్వంచ సంతోష్, పాల్వంచ బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఇరుముడి కట్టి శబరిమలక్కు

**సూర్య.చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మాలాధారణ చేసి 41 రోజులు మండల కాలపూజ నిర్వహించిన అయ్యప్ప భక్తులకు స్థానిక మార్కండేయ దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి గురుస్వామి మేడిశెట్టి రాజు 12 మంది స్వాములకు ఇరుముడి కట్టగా అయ్యప్ప నామస్మరణతో అయ్యప్ప దీక్షాపరులు శబరి యాత్ర అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు దేవుడు మల్లేశం, రాజూరి రవీందర్, పొన్నాల శ్రీనివాసరావు, లింగాల రాజయ్య, కొత్త గణేష్, లింగాల లింగయ్య, మరి లక్ష్మణ్, సింగిల్ విండోచైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలుక త్రిభువన్, మొగిలి రవి, మార్త మల్లేశం, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జింక పవన్

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు ఎన్నికయ్యారు. శుక్రవారం నూతన కార్యవర్గం ఎన్నిక కోసం విలేకరులు అత్యవసర సమావేశం అయ్యారు. నూతన అధ్యక్షుడిగా జింక పవన్(ఆదాబ్ హైదరాబాద్ పత్రిక) మిగతా 6గురు సభ్యుల తీర్మానంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అనంతరం జింక పవన్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటు పడుతానని అన్నాడు. ఈఎన్నికకు సహకరించిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికలో సభ్యులుగా మహేష్ (మెట్రో ఈవెనింగ్స్), రమేష్ (మనతెలంగాణ), బాబు (సూర్య), వెంకట్ రెడ్డి(ఆంధ్ర ప్రభ), దినేష్(చురకలు), సంతోష్( తెలంగాణ పత్రిక)లు ఎన్నికయ్యారు.

## గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌కు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి అది ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం బాలరాజు పల్లి ప్రాథమిక పాఠశాలలో భారతదేశపు మొదటి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు పులి రామ్ గోపాల్ మాట్లాడుతూ మహిళల బాలికల విద్యకోసం, అసమానతలు లేని కుల రహిత సమాజం కోసం,మహిళల,అణగారిన వర్గాల హక్కులకోసం, మూడనమ్మకాల నిర్మూలనకై, అస్పృశ్యతలను రూపుమాపడానికై ఉద్యమించిన మొదటి మహిళ సావిత్రి ఉపాధ్యాయురాలని కొనియాడారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులైన లతిక, అనిత టీచర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశం, ఉపాధ్యాయులు మధుకర్ పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మహిళలకు చదువులు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని అఖిల భారత మహిళా సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముశం రమేష్, అన్నదాస్ గణేష్, దాసరి రూప, లతా, సిరి మల్లసత్యం, ఉడుత రవి, జిందం కమలాకర్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## - విద్యార్థులకు పండ్ల పంపిణీ

**సూర్య -కోరుట్ల**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లోని పాఠశాలలో సావిత్రిబాయి పూలే194 జయంతి వేడుకలను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం కోరుట్ల డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయురాళ్లకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 174 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే మహిళల అభివృద్ధి కోసం, చైతన్యవంతం చేయడం కోసం పాఠశాలలను ఏర్పాటు చేసి, మహిళలను విద్యావంతురాలను చేశారన్నారు. అప్పుడే ఆమె సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజా రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, కోశాధికారి భూపల్లి నగేష్, మాల సంఘం అధ్య



క్షుడు పోట్ట లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, పసుల కృష్ణ ప్రసాద్,సామల దశరథం, ఎడ్ల ప్రభాకర్, సామల రాజు నరసయ్య, ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావు, అఖిల్ అహ్మద్, ముక్క కవిత, రాచర్ల హరిత, చిలువేరి కవిత, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**- రామకృష్ణ డిగ్రీ కళాశాలలో......**

పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో వీరనారి మహాత్మా సావిత్రిబాయి పూలే 194వ జయంతిని తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి షికారి గోపి కృష్ణ మాట్లాడుతూ గొప్ప మానవతా మూర్తి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని, బడుగు బలహీన వర్గాల ఉన్నతికి విద్యార్థుల విద్యాభ్యాసం కోసం అలు పెరుగని కృషి చేసిన యోధులు వీరనారి సావిత్రి బాయి పూలే సామాజిక ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శ ంగా తీసుకొని సమాజాన్ని చైతన్య పరచాల్సిన బాధ్యత యువ భారతీయుల భుజస్కంధాలపై ఉందని ఆశిస్తూ, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహనీయులని అన్నారు.

**- సి ప్రభాకర్ గ్రంథాలయంలో.....**

పట్టణంలోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చేన్న విశ్వనాథం, రాస భూమయ్య, సుతారి రాములు, సుతారి గంగమని, రామిల్ల రాంబాబు, మచ్చ కవిత, రాస గీత, సాంబారు సంతోష్, మహేష్, రాధా, రాంబాబు, లక్ష్మీనారాయణ,రాచకొండ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి యూనిట్లను పరిశీలించిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలోని ఆయా గ్రామాల్లోని పొలాస, పోరండ్ల, లక్ష్మీపూర్ గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులు నిర్వహిస్తున్న ఆయా యూనిట్స్‌లను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ పరిశీలించడం జరిగింది.పొలాస గ్రామానికి చెందిన హోటల్,పోరండ్ల గ్రామంలో డైరీ యూనిట్, కిరాణం జనరల్ స్టోర్, లక్ష్మీపూర్ గ్రామంలో పిండి గిర్నీ, మ్యారేజి క్యాపులు, కుండల తయారీ,మ్యాట్‌ల తయారీ, జ్యూట్ బ్యాగుల తయారీ, కోల్డ్ ఫ్రెష్ ఆయిల్,మినీ రైస్ మిల్లు,జనరల్ స్టోర్ తదితర యూనిట్లను పరిశీలించి, అమ్మకాలు, మార్కెటింగ్,ఆదాయం



తదితర అంశాలను సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాల సభ్యులకు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పలు రకాల ఆర్థిక వనరులను సమకూరుస్తు ప్రోత్సాహం అందిస్తుందని, జిల్లాలో బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, గ్రామ సంఘం, పి.యం.ఎఫ్.యం.ఇ., ఇతర బ్యాంక్ వ్యక్తిగత రుణాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా ఆయా రకాల ఆహార ఉత్పత్తులను, వివిధ రకాల ఎంటర్ పెన్యూర్ యూనిట్లు, వ్యవసాయ రంగ ఉత్పత్తులను ఏర్పాటు చేయించి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడం జరుగుతుందని,గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న ఈ కార్యక్రమాలను మహిళలు ఉపయోగించుకోవాలని అన్నారు.జిల్లా ఎపిడి చరణ్ దాస్,ఎపియం వి.గంగాధర్, సి.సి.లు రవీందర్, మరియా,సమాఖ్య అధ్యక్షురాలు యం.సత్తవ్వ, వి.ఓ.ఏ.లు రమ, సత్య, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి,పలువురు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులు

## - అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత

**సూర్య జగిత్యాల**



సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని అడిషనల్ కలెక్టర్ బి. ఎస్.లత అన్నారు. అడిషనల్ కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 క్యాలెండర్లను, వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు పత్రికలను అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘ ప్రతినిధులు వయోధికుల కోసం చేస్తున్న సేవలను అభినందించారు. హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్ బి. విజయ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, ఎం.డి.జబ్బార్, ఎం.డి.ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్ దిండిగాల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహానీయరాలు సావిత్రిబాయి పూలే

**సూర్య కొడిమ్యాల**

స్త్రీల విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహానీయరాలు సావిత్రిబాయి పూలే అని వారి ఆశయాల కొనసాగింపులో నేటి యువత ముందుకు రావాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ పిలుపునిచ్చారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతోత్సవాలను సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పేట భాస్కర్, మాజీ వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్, జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు కొలపురం రమేష్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి,టిఎవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిరిసిల్ల నర్సయ్య, నాయకులు శనిగారపు రాజేష్, నేరెళ్ల మహేశ్, ఎలగూర్తి రవి, రాచకొండ చందు,దొంతరవేణి నర్సయ్య, పర్లపెల్లి ప్రభుదాస్,దుబ్బాక చందు, కట్ల శంకర్, అక్కినపల్లి మహిపాల్, కొండవేణి జలందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత చైనా మాంజాను అమ్మినా, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు. చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు,డయల్ 100 ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు.

# సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ,10 మంది నిరుపేదలకు దుప్పట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనా థం, కోశాధికారి వేల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య వెల్లటూర్**



జగిత్యాల జిల్లా వెల్లటూర్ మండలం జగదేవుపేట గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలను శాలువా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొత్తపల్లి సునీత, సామజిక కార్యకర్త పొన్నం రాజమల్లయ్య, అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చల స్వామి, గాగిరెడ్డి సత్తిరెడ్డి, అసాది అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు బొద్దుల చంద్రశేఖర్, ఎల్లల రామచం దర్, రంగ రాధాకిషన్, కృష్ణవేణి, బైరి శ్రీనివాస్, ఎన్ సుజాత, క్యాతం నాగేశ్వరి, శిరీష, సత్యనారాయణ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించరాదు

## - మండల ప్రత్యేక అధికారి ఎస్ ఎల్ మనోహర్

**సూర్య పెగడపల్లి**



గ్రామాల అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించరాదని మండల ప్రత్యేక అధికారి ఎస్ ఎల్ మనోహర్ పేర్కొన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవా రం వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లులతో ఆర్థిక సంవత్సరానికి గాను, సబ్ కి యోజన సబ్ కి వికాస్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని నర్సరీలోని మొక్కల పెంపకం పై జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామపంచాయతీ అభివృద్ధి పనులు అలసత్వం వహించరాదని, గ్రామాల్లో మురుగు కాలువల శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ చల్లి, పరిశుభ్రంగా ఉంచాలని, వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, చెత్తను ఎప్పటికప్పుడు ట్రాక్టర్లతో సేకరించి డంపింగ్ యార్డ్ తరలించాలని, పలు అంశాలపై సంబంధిత అధికారులకు సూచన చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బి రవీందర్, మండల పంచాయతీ అధికారి యం మహేందర్, ఏ.ఈ శంశీర్ ఆలీ, విద్యాధికారి సులోచన, ఏపీఎం సమత, అంగన్వాడి సూపర్వైజర్లు సుభద్ర, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## - చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకే రవిశంకర్ అన్నారు. కరీంనగర్ నగరంలోని విపార్క్ హోటల్లో శుక్రవారం రోజున ఆయన మీడియ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకే మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అద్దాల పునాదిపై ఏర్పడిందని, ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, రైతులకు సంక్రాంతి పండుగ వరకు ఇస్తానన్న రైతు భరోసాను రైతులకు ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, రుణమాఫీ, కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం, నిరుద్యోగ యువతీయులకు నిరుద్యోగ భృతి, దళిత బంధు, రైతులు పండించే ధాన్యానికి బోనస్, నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్, గురుకులల్లో మౌలిక వసతులఏర్పాటు, ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన అన్ని పథకాలను అమలు చేయుటలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రశ్నించే వారిని అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఎన్ని నిర్బంధాలు సృష్టించిన ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తూనే ఉంటామని, మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు అయ్యేవరకు ప్రభుత్వంపై పోరాడుతూనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌తో పాటు, కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బంధారపు అజయ్ కుమార్ గౌడ్, ధ్యావ మధుసూదన్ రెడ్డి, యూనివర్సిటీ బీ ఆర్ ఎస్ వి ఇన్చార్జి చుక్క శ్రీనివాస్, నగర బీ ఆర్ ఎస్ వి అధ్యక్షులు బొంకూరి మోహన్, వివిధ మండలాల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావు, సాంబయ్య, దూలం బాలా గౌడ్, సోమిరెడ్డి నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మలే ప్రజా సంఘాలు

## - ప్రజాసంఘాల బలోపేతం లక్ష్యంగా ముందుకు కదలండి - సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రజా సంఘాలే ప్రధాన పట్టుకొమ్మలని అలాంటి ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యంగా పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ముందుకు కదలాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుల మరియు ప్రజా సంఘాల సంయుక్త సమావేశం టేకుమల్ల సమ్మయ్య అధ్యక్షతన జరిగినది. సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సీపీఐ వందేళ్ల ఉద్యమ చరిత్రలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని, వర్గ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక, కర్షక, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ముందుండి పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండా పార్టీయేనని, భారతదేశంలో మొట్టమొదటగా ప్రజా సంఘాలను ఏర్పాటు చేసిందని, కార్మికులః కోసం ఏ.ఐ.టీ.యు.సీని, విద్యార్థుల కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య, యువజనుల కోసం అఖిలభారత యువజన సమాఖ్య, మహిళల కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య, రైతుల కోసం అఖిల భారత కిసాన్ సభ, వ్యవసాయ కూలీల కోసం భారత్ కేక్ మజ్దూర్ యూనియన్, కళాకారుల కోసం ఇప్టా ఇలా అనేక రకాల సంఘాల ఏర్పాటు చేసి అన్ని రంగాల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు పోరాటాలు నేటికీ నిర్వహిస్తుందని, అలా పార్టీ అభ్యున్నతి కోసం, బలోపేతం కోసం ప్రజా సంఘాల నిర్మాణం బలంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని, అందుకోసం ప్రజా సంఘాల బాధ్యులు నిరంతరం శ్రమించాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మీ, టేకుమల్ల సమ్మయ్యతో పాటు ప్రజా సంఘాల ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.

# న్యావాదుల క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా జడ్జి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (AILU) ఆధ్వర్యంలో ముద్రించిన న్యాయవాదుల క్యాలెండర్ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆవిష్కరించారు. న్యావాదుల సౌకర్యార్థం పాకెట్ క్యాలెండర్‌ను ముద్రించిన ఐలు సంఘాన్ని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.రాజ్ కుమార్, కార్యదర్శి బీమా సాహెబ్, ఐలు జిల్లా కన్వీనర్ జి.సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు లచ్చిరెడ్డి, గుణవథ్ సింగ్, రాచకొండ ప్రభాకర్, లక్ష్మణరావు, కే.సి మూర్తి, కత్రోజ్ ప్రభాకర్, జనార్ధన్ గౌడ్, రాజేష్, తనుకు మహేష్, సతీష్, తిరుపతి, దిలీప్, హరికృష్ణ, భవాని, సవిత, లావణ్య, రజిని, అనూష, కన్నూరి సురేష్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ టీజీ ఎన్పీడీసీ ఎల్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా SE మేక రమేష్ బాబు, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి, అనంతరం మాట్లాడుతూ మహా నీయులను ఆదర్శంగా తీసుకొని ఇతరులకు సేవ చేయాలని అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తూ నిరంతరంగా నాణ్యమైన కరెంటును వినియోగదారులకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో DEs పి.చంద్రమౌళి, కాళిదాసు, SAO రాజేంద్రప్రసాద్, ADEs, శ్రీనివాస్, లావణ్య, ఏవోలు, పిఓ చంద్రయ్య, కిరణ్ కుమార్, శ్రీనివాసు, సత్యం, జనార్ధన్, సునీత, కవిత, స్వప్న, అనిత, సంపూర్ణ, సరస్వతి, ప్రసన్న శ్రీ, యూనియన్ల, అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ

**సూర్య తిమ్మాపూర్**



రేణికుంట 2వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పిల్లలు తల్లులు తీసుకోవాల్సిన ఆహారం గురించి, జాగ్రత్తల గురించి చెప్పడం జరిగింది. ప్రీస్కూల్ సిలబస్ గురించి దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలు కచ్చితంగా అంగన్వాడి సెంటర్ కి నమోదు కావాలనే తెలపడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా RBSK డాక్టర్ పిల్లలు, తల్లులు తీసుకోవలసిన ఆహరం, జాగ్రతల గురించి చెప్పారు. వారందరిని చెకప్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత, RBSK డాక్టర్ సుస్మిత, అంగన్వాడీ టీచర్ రజిత, స్వరూప, ఆషాలు ఆయా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




స్త్రీలు విద్యకు ఆరాధ్య దైవం, ప్రపంచ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన గొప్ప మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే అని పాఠశాల నిర్వాహకులు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించినటువంటి వేడుకలలో పాల్గొన్నారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో సావిత్రి బాయి జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 194వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఝాన్సీ, గాయత్రి, ఏజీపీ గుర్రం శ్రీనివాస్ గౌడ్, పలువురు న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# ELTA ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలు

**సూర్య తిమ్మాపూర్**



ELTA తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్, వక్తృత్వ మండల స్థాయి పోటీలు జడ్పిహెచ్ఎస్ ఎల్ఎండి కాలనీ పాఠశాలలో నిర్వహించడం జరిగిం ది. ఈ పోటీల్లో ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ప్రథమస్థానం శారన్ సనబార్ (జడ్పిహెచ్ఎస్, నుస్తులాపూర్), ద్వితీయస్థానం మెహరిన్ (జడ్పిహెచ్ఎస్, ఎల్ఎండి కాలనీ), వక్తృత్వ పోటీలో నేహా రింజూమ్, (జడ్పిహెచ్ఎస్, ఎల్ఎండి కాలనీ), ద్వితీయ స్థానం అక్షయ్ (జడ్పిహెచ్ఎస్, ఎల్ఎండికాలనీ) గెలుపొందారు. మోడల్ పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొని అన్ని విభాగాలలో బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, ELTA మండల కన్వీనర్లు భాస్కర్ రెడ్డి, వివేకానంద చారి మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి ఆంగ్ల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే

## - యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్

**సూర్య, చొప్పదండి**




సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రేవల్లి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు సుమలత, రోజా రాణి, ఎస్ పద్మ, వి పద్మ లను హెచ్ఎం సిరిపురం ఆనందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ విద్యా ద్వారానే విధిరాత మారుతుందని నమ్మి బాలికల కోసం మొదటి పాఠశాలను తెరిచి విద్య నేర్పి వివేకవంతులుగా చేసి, చైతన్యవంతులను చేసిన ఘనత జ్యోతి భా పూలేది అన్నారు. మహిళలను అనాగరిక, అసమంజ సామాజిక కట్టు బాట్లను ఛేదించి మహిళా విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిందని కొనియాడారు. పూలే జన్మదినాన్ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సునన్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టిజిఎల్ఏ -711 కాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



టిజిఎల్ఏ-711 కరీంనగర్ జిల్లా 2025 క్యాలెండర్‌ని శుక్రవారం జిల్లా అధ్యక్షులు బండి రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.వేంకట రాజిరెడ్డి ఆధ్వ ర్యంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి జి.జగన్మోహన్ రెడ్డి, వి.ఆంజనేయ రావు రాష్ట్ర ప్రాచార్యుల సంఘం సంయుక్త కార్యదర్శి, టి.మహేందర్ కుమార్ జిల్లా ప్రాచార్యుల సంఘం అధ్యక్షులు శశిధర్ శర్మ, జిల్లా జిజెఎల్ఏ అధ్య క్షులు వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. శేఖర్, రాష్ట్ర ఒకేషనల్ కార్యదర్శి సిహెచ్. విశ్వనాథ రెడ్డి, రాష్ట్ర వర్గ సభ్యులు టి. రమేష్, కె. సురేష్, డి.మహేష్, సహ అధ్యక్షులు జి.రాజ మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మహేశ్వర్, మల్లారెడ్డి, ట్రెజరర్ శ్రీకృష్ణ ప్రసాద్ రాజు, వైస్ ప్రెసిడెంట్స్ గోవర్ధన్ రెడ్డి, సంపత్ కుమార్, రాం కిషన్, అడ్వైజరీ సెక్రటరీ రవికుమార్, జాయింట్ సెక్రటరీలు రాజేశ్వర్, సంపత్, యం శ్రీనివాస్, రాహుల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు యం. శ్రీధర్, రాజు, శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి జి.మమత, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు సి. ఉమా మహే శ్వరి, యస్. కరుణ, నహేదా బేగం, లక్ష్మి, మరియు ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సావిత్రీబాయి ఫూలే పోరాటం స్ఫూర్తిదాయకం

## - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ శాసనసభ్యులు సత్యనారాయణ మాట్లాడుతూ సాక్షరతతోనే మహిళా సాధికారత సాధ్యపడుతుందని అన్నారు. మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి ఫూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆ మహనీయురాలుకు ఘనంగా నివాళలర్పిస్తూ ఈ మేరకు పత్రికా ప్రకటన జారీ చేశారు. చదువు వల్లనే మహిళల సాధికరత సాధ్యపడుతుందని సావిత్రీబాయి ఫూలే బలంగా విశ్వసించారని, అందుకే ఆమె మహిళలకు విద్యనందించేందుకు నిరంతరం పాటుపడ్డార కవ్వంపల్లి పేర్కొన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రపుటల్లో



నిలిచిపోయిన సావిత్రీబాయి ఫూలే తనకున్న శక్తిసామర్థ్యాలతో సమాజంలో చారిత్రాత్మకమైన మార్పులకు పునాది వేశారని ఆయన కొనియాడారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించడమే కాకుండా అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని, లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సావిత్రిబాయి ఫూలే ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సావిత్రిబాయి ఫూలే చేసిన కృషి, త్యాగాలకు గుర్తింపుగా ఏటా సావిత్రిబాయి ఫూలే జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మహిళా ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు అందజేశారు.

# సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి.

## - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. - ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి ఉత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆమె చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లా అధికారులతో కలిసి పూల మాలలు వేసి, నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ



మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వ సాధనకు పోరాడారని వివరించారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకు న్నారు. భారత సమాజంలో చారిత్రాత్మ కమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులకు మండల ఎంఈఓ లకు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని వారికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టరు బి.ఎస్. లత, ఏవో హన్మంతరావ్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, డిఇఓ రాము, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

# జిల్లా కలెక్టరేట్ సందర్శన



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడానికి జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పర్యావరణానికి హానికరముకాని, సృజనాత్మకమైన శుభాకాంక్ష కార్డులను సమర్పించారు. ఇవి పర్యావరణాన్ని సంరక్షించే స్కూల్ నిబద్ధతను ప్రతిబింబించాయి. సమావేశం సందర్భంగా, విద్యార్థులు ఐక్యరాజ్యసమితి 17 సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (%ాణ+౦%) పట్ల నిబద్ధతతో ఉన్న బాధ్యతాయుత యువకులుగా మారేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రతిజ్ఞ ద్వారా వారు ఒక సమర్థవంతమైన, సమాన హక్కులతో కూడిన భవిష్యత్తును సృష్టించాలనే తమ సంకల్పాన్ని తెలియజేశారు. ఈ సందర్శనలో ప్రధానంగా విద్యార్థులు జిల్లా స్థాయిలో ఒక %ాణ+% క్లబ్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రస్తావించారు. ఈ క్లబ్ ద్వారా జిల్లాలోని పాఠశాలలు తమ అభిప్రాయాలను పంచుకోవడమే కాకుండా, %ాణ+౦% ను ప్రోత్సహించే కార్యక్రమాలను అమలు చేయడం కోసం వేదికగా ఉపయోగపడుతుంది కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థుల ఆలోచనాత్మక వినూత్న ప్రయత్నాన్ని మెచ్చుకుని, వారు మరింత ప్రతిఫలం పొందేలా ప్రోత్సహించారు. అదనంగా, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అనుదీప్ సౌగని సామాజిక విభాగం, స్టూడెంట్ కౌన్సిల్ యొక్క ప్రపంచవ్యాప్తంగా జ్ఞానాన్ని పంచుకోవడం, పర్యావరణంపై అవగాహన పెంపొందించడంలో చూపించిన కృషిని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ శ శ్వేత ఈ కార్యక్రమం స్కూల్ యొక్క నైతిక, సాంఘిక బాధ్యతలు కలిగిన నాయకులను తయారు చేయాలనే దృష్టికి అద్దం పట్టే కార్యక్రమమని చెప్పారు. ఈ సందర్శన ఆ సంవత్సరానికి ఆత్మవిశ్వాసాన్ని, స్ఫూర్తిని ఇచ్చింది, అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ సామాజిక సున్నితత్వం కలిగిన గ్లోబల్ లీడర్లను తయారు చేయడంలో చూపిస్తున్న నిబద్ధతను హైలైట్ చేసింది.

# ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

## - సావిత్రీబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రేకుర్తి లోని శాతవాహన యూనివర్సిటీ ముందుగల జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన సావిత్రీబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సామాజిక విప్లవకారిని అని బాల్యవివాహాలకు, మూఢ నమ్మకాలకు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ధీరవనిత అని కొనియాడారు. సావిత్రీబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్, నాగి అశోక్, అస్తపురం తిరుమల, అస్తపురం



రమేష్, జక్కుల మల్లేశం, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఊరడి లత, రజితా రెడ్డి, మహాలక్ష్మి, స్వప్న, మమత, శరణ్య, దుర్గం శ్రీనివాస్, దుర్గం సుధీర్, లక్ష్మీరా జం, మల్లేశం పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తా

## - ఆశీర్వదించండి... పనిచేసి చూపిస్తా

## - పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**సూర్య మంథని**



నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తనని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆశీర్వదించాలని, పనిచేసి చూపిస్తానని పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణం ఎస్ఎల్బి గార్డెన్ లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేలా మారుతి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్, నిజామాబాద్ ఆదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం ముందుగా నరేందర్ రెడ్డి సరస్వతీ దేవికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందుకు గర్వపడుతున్నానని, పట్టభద్రులకు సేవ చేసుకునేందుకు అవకాశం వచ్చిందని, వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని పట్టభద్రులు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు నెలకొల్పి 35 సంవత్సరాలు పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు. గత 35 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవ చేస్తూ, వారి ఉన్నత జీవితానికి కృషి చేస్తున్నానని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగుల తరఫున గొంతుకనై పని చేస్తానని అయిన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు అక్కపాక తిరుపతి, బాపు గౌడ్, దహగం శ్రీనివాస్, న్యాయవాదులు సతీష్, అంజన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతురాజు సమ్మయ్య, పాత్రికేయులు గడిపెల్లి అజయ్, మాజీ సర్పంచ్ నారాయణ, విద్యార్థి నాయకులు బెజ్జంకి డిబంగర్, అర్ల సందీప్, చిల్లప్ప గారి సునీల్, ఉపాధ్యాయురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సీనియర్ అధ్యాపకులు లక్ష్మిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఘనంగా శాలువతో సన్మానించి సత్కరించారు.

# పది లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

## - కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాబోయే పదవతరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పదో తరగతి విద్యార్థుల కోసం రూపొం దించిన ప్రత్యేక కార్యాచరణను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఉపాధ్యాయులు ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు గర్హాజర్ కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆమె చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా అధికారులతో కలిసి శుక్రవారం పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడారని వివరించారు. పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే

**సూర్య-గోదావరిఖని:**




భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను జరుపుకోవడం గర్వకారణమని ఇక్కడి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి విద్యాసంస్థలో ఆ మహనీయురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి ఘటించారు. ఈ సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి ఆమె అని వివరించారు. అణగారిన మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ మహనీయురాలని జయంతిని మహిళా దినోత్సవం గా జరుపుకోవడం మహిళలందరికీ గర్వకారణమని అన్నారు. మహిళలు ఇంకా అన్ని రంగాల్లో ముందుకు రావాలని మంజుల శ్రీనివాస్ రెడ్డి కోరారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వం కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న తరుణంలో మహిళా ఉపాధ్యాయులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.



## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ముకరంపుర లోని జ్యోతిబాపూలే మైదానంలో ఆమె చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు కేశిపెద్ది శ్రీధర్ రాజు , ఆది మల్లేశం పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా అభ్యుదయం కోసం విద్య కోసం ఆ విశ్రాంతిగా కృషిచేసిన దేశంలోనే తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే, కుల మత బేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని తెలిపిన వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వం జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆది దంపతుల విగ్రహాలు జ్యోతిబాపూలే మైదానంలో ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నా రోజు రాకేష్ చారి , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంథెని కిరణ్ , బీసీ మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని , పెంట శ్రీనివాస్ కాయతోజి బ్రహ్మాచారి, గడమల్ల శ్రీనివాస్, బియ్యని తిరుపతి , శానకొండ వాసు , గూడూరి సురేష్ , ఆకుల సురేష్, సదానంద చారి గుమ్మడి శ్రీనివాస్ , రవీంద్ర చారి తో పాటు బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం వ్యవసాయాధికారులు పలు రకాల పంటలను పరిశీలించారు. మండల కేంద్రంలో సంధ్యరాణి, బొమ్మేన లో మౌనిక, పోశానిపేటలో సుష్మ శ్రీ లు వరి పంట,మొక్క జొన్న, వేరు శనగ పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వరిలో ప్రస్తుతం కాండం తొలుచు పురుగు, జింకు లోపం వచ్చే అవకాశం ఉందని వాటి నివారణకు కార్బన్ హైడ్రాక్లోరైడ్ 4 జి గుళికలను 8 కిలోలు ఎకరాకు నాట్లు వేసిన 20–25 రోజుల లోపు, జింకు లోపం లక్షణాలను గమనించి 2గ్రాముల జింక్ సల్ఫేట్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని, మొక్క జొన్న పంటలో. కత్తెర పురుగు ఆశించినట్లైతే నివారణ కోసం ఇమామెక్టిన్ జెంబొయెయిట్ ఎకరాకు 80గ్రాముల కోరాంట్రాని లిప్రోల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని, వేరు శనగ పంటలో ఆకుముడత పురుగు కు పంట వేసిన 15 – 45రోజుల లోపు క్లోరోఫైరిఫాస్ 500మీ ఎసిఫిట్ 300గ్రాముల ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు.

## సామాజిక విప్లవకారిణి సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**సూర్య చొప్పదండి**




సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని రేవల్లి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు సుమలత, రోజారాణి,ఎస్ పద్మ,వి పద్మ లను హెచ్ఎం సిరిపురం ఆనందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ విద్యా ద్వారానే విధిరాత మారుతుందని నమ్మి 1948 జనవరి 1న బాలికల కోసం మొదటి పాఠశాలను తెరిచి విద్య నేర్పి వివేకవంతులుగా చేసి, చదువు చెప్పి చైతన్యవంతులను చేసి మహిళలను ఇంటికి,వంటకి, ఒంటికె పరిమితం చేసిన ఆనాటి అనాగరిక,అనైతిక, అసమంజ సామాజిక కట్టుబాట్లను ఛేదించి మహిళా విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సునన్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.

**సూర్య సారంగాపూర్**



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సారంగాపూర్ మం డల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళా శాలలో శుక్రవారం ఉపాధ్యాయ సిబ్బంది మహిళా ఉపాధ్యాయులకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మా కళాశాల మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి, సత్యనారాయణ గారు , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

**- తహసిల్దార్ కు వినతి పత్రం**

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో పేద ప్రజల ఆరోగ్య రీత్యా దృష్టిలో పెట్టుకొని సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలో ఉన్న 23 గ్రామాల ప్రజలకు సరైన వైద్యం అందుబాటులో లేక దూరప్రాంతాలకు వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏదైనా సంఘటన జరిగిన, ఆరోగ్య సమస్య వచ్చిన వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ వెళ్లే పరిస్థితులుఏర్పడుతున్నాయి. మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే మండల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ప్రభుత్వ దృష్టికి, కలెక్టర్ , ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరలో అభివృద్ధిలో భాగంగా 50, పడకలఆస్పత్రిని ఏర్పాటు చేయాలని పేద ప్రజల పక్షాన మండల సిపిఎం పార్టీ కోరుతుంది . ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మండల నాయకులు సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, కడుదుల రవి, సింగిరెడ్డి మల్లయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గంను శుక్రవారం రోజున ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా నందాడపు అంజయ్యను క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడిగా పోగుల మోహన్, ప్రధాన కార్యదర్శిగా కూర్మచెలం సత్యనారాయణ, కోశాధికారిగా ఆకుల గంగాధర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నంద్యాడపు అంజయ్య మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నూతన మండలంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంతో పాటు పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలల కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బింగిశెట్టి వెంకటేష్, ఎలిగేటి సూర్యకిరణ్, దేశవేణి ధర్మేష్, ఎలిగేటి ప్రదీప్, సుడిగేపు పరుశురాం, తుమ్మనపెల్లి శ్రీనివాస్లతో పాటు తదితరులుపాల్గొన్నారు.



## జే.బీ.ఎం. బస్ డ్రైవర్లుగా నియమితులైన వారికి శిక్షణా కార్యక్రమము

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రీజియన్లోని కరీంనగర్ – 2 డిపో నుండి అద్దె ప్రాతిపదికన నడుపుతున్న జే.బీ.ఎం.సంస్థకు చెందిన ఎలక్ట్రిక్ బస్సులలో డ్రైవర్లుగా పనిచేయుటకు ఎంపిక చేయబడిన డ్రైవర్లకు.కరీంనగర్ బస్ స్టేషన్లోని సమావేశ మందిములో శిక్షణా కార్యక్రమము నిర్వహించడము జరిగింది.ఈ కార్యక్రమములో డ్రైవర్లను ఉద్దేశించి రీజనల్ మేనేజర్ బి. రాజు మాట్లా డుతూ గతంలో వేరు వేరు ప్రయివేటు సంస్థలలో ( లారీలు, వ్యాన్లపై ) పనిచేసినపుడు లభించని గుర్తింపు ఆర్టీసీ సంస్థలో పని చేస్తే లభిస్తుందని, ఆర్టీసీ అంటేనే నమ్మకమైన,సురక్షితమైన ప్రయాణమని, కావున మన పై ఎంతో నమ్మకముతో మన బస్సులలో ప్రయాణించే ప్రయాణీకులను సురక్షితంగా వారివారి గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత సంస్థలో పనిచేసే ప్రతి ఒక్క డ్రైవర్పై వుంటుందని అన్నారు.అందుగురించి ప్రతి డ్రైవర్ రోడ్డు నియవాలను పాటిస్తూ,, సెల్ఫోన్ డ్రైవింగ్కు దూరంగా వుండాలన్నారు.ఈ కార్యక్రమములో కరీంనగర్ రీజియన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్ ) కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతిరెడ్డి,కరీంనగర్ – 2 డిపో మేనేజర్ వి. మల్లయ్య పాల్గొన్నారు.

## అల్లీపూర్ గాయకునికి కళాబంధు అవార్డు

**సూర్య, రాయికల్**



దళిత బహుజన స్త్రీ జనోద్ధరణకు,మహిళా విద్యకు తన జీవితం అంకితం చేసిన త్యాగమూర్తి సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా, సావిత్రిబాయి పూలే మెమోరియల్ ఆర్గనైజేషన్ వారు ప్రతి ఏటా వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి అందించే అవార్డులలో ఈ సంవత్సరం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ బోదనపు నటరాజ్ కి అందజేశారు. నటరాజ్ కళారంగంలో చేసిన సేవలను గుర్తించి కళాబంధు అవార్డును ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సురేష్ కుమార్ ,అధ్యక్షులు కృష్ణమూర్తి అందజేసే ఘనంగా సత్కరించారు.నటరాజ్ కు అవార్డు రావడం పట్ల పలువురు కళాకారులు అభినందనలు తెలియజేశారు.

## నేడు ఇల్లంతకుంటలో విద్యుత్ కు అంతరాయం

**సూర్య.ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో అంతర్గత పనులు మరమ్మత్తులు చేపట్టనున్న నేపథ్యంలో నేడు (శనివారం) ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని ఇల్లంతకుంట సెస్ ఏఈ నగేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఇల్లంతకుంట 132 కె.వి.సబ్ స్టేషన్ పరిధిలోని 33 కె.వి. సబ్–స్టేషన్ల క్రింద ఉన్న అన్ని గ్రామాలు ఇల్లంతకుంట, సోమవారంపేట, అనంతగిరి, పెద్దలింగాపురం, చీర్లవంచ, రాంచంద్రపూర్, రహీంకణపేట, కందికట్కూర్ సబ్–స్టేషన్ల క్రింది అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం రేపు ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం వుంటుందని తెలిపారు.రైతులు, గ్రామస్థులు సహకరించాలని ఆయన కోరారు.

# సావిత్రిబాయి పూలేలు మహిళలకు ఆదర్శం

## - ఉల్లంపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఆమె బాలికా విద్యను



ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. మహిళ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఎక్కడ లేని విధంగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఉల్లంపల్లిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సుధగోని శ్రీనివాస్ గౌడ్,వీరన్న యాదవ్,పోలు స్వప్న,ఉల్లంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి,కానవేని శివకుమార్, గంపల శ్రీనివాస్,సుధగోని దినేష్, నాంపల్లి తిరుపతి,సుధగోని రాజు,స్కూల్ హెడ్ మాస్టర్ సాదిక్ మసారత్ అలీ,ఉపాధ్యాయులు లావుద్య కాళిదాసు,రచల్ ఇలియాస్ కరుణాకర్,లింగాల రాజు,అంగన్వాడీ టీచర్స్ నర్సింగోజు పద్మ,కోల శారద, బుర్ర శ్రీలత, కొత్తపల్లి సంధ్య, కొత్తపల్లి సుజాత, కానవేని మల్లయ్య, కొత్త తిరుపతి, కొత్తపల్లి వినోద్, నర్సింగోజు విజయ్, కానవేని ఒదయ్య, జేరిపోతుల రాజు, విద్యార్థి విద్యార్థినిలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి పూలె జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహిళల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతలురూ పుమాపడానికి విశేష కృషి చేసిన సమాజిక ఉద్యమ కారిణి సావిత్రి బాయిపూలె జయంతి సందర్భంగా వారి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్,నాయకులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ఎదుల్లా రాజశేఖర్, నాంపల్లి శ్రీనివాస్, గుగ్గిళ్ళ శ్రీనివాస్,కరీంనగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ 37 వ డివిజన్ యూత్ అధ్యక్షులు నాగుల కిరణ్ కుమార్ గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, జిల్లా నాయకులు అనుమల్ల ఉమశంకర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులుఘనంగా నివాళులు అర్పించినారు.

## మత విద్వేషాలు రెచ్చగొట్టిన వారిపై ఫిర్యాధు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



సిరిసిల్ల కు చెందిన నాగుల శ్రీనివాస్ డిసెంబర్ 31మంగళవారం నాడు సిరిసిల్ల బిజెపి టౌన్ వాట్సాప్ గ్రూపులో ప్రవక్తమహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను,ముస్లిం మహిళలను దూషిస్తూ గ్రూపులో పోస్ట్ చేయడం పై ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల ముస్లిం కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్లో అతడిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముస్లింల మనోభా వారు మాట్లాడుతూ... ముస్లింల మనోభావాలు దెబ్బతీసేల మత విద్వేషాలు రెచ్చగొడుతూ వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మండల అధ్యక్షుడు షాదుల్లా,లాల్ మహమ్మద్, అయూబ్, ఇర్ఫాన్,అహమ్మద్, సాహెబ్, ఫున్ను భయ్, గౌస్, మహబూబ్,సయ్యద్ షరీఫ్,షకిల్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండలం కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి (మహిళ ఉపాధ్యాయ దినోత్సవం) వేడుకలు గురువారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉపాధ్యాం ుునిలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొ దటి మహిళా ఉపాధ్యాయురాలు మహోన్నతమైన లక్ష్యసాధకురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. దేశంలోనే అణగారిన వర్గాలకు విద్యాలయాన్ని ప్రారంభించి విద్యాబుద్ధులు నేర్పిన ధీరవనిత పూలే అని ఆడపిల్లలకు విద్యనందించుటకు 1951వ సంవత్సరంలోనే పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలికేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగా నర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## పీఎం మోడీ ఎంపీ అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం.

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో ప్రధానమంత్రి మోడీ ఎంపీ అరవింద్ చిత్రపటాలకు బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు చేసినందున, 2025 కొత్త సంవత్సరం లో రైతులకు పీఎం కిసాన్ సమ్మన్ యోజన నిధి కింద సంవత్సరానికి ?10,000 కు పెంచుతూ జీవో మంజూరు చేయడం శుభ పరిణామం అని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ప్రధాని నరేంద్ర మోడీ,ఎంపీ ధర్మపురి అరవింద్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలే చంద్రశేఖర్,గొడ్డండ్ల రాజగోపాల్,గొడ్డండ్ల రాజశేఖర్,మిట్టపల్లి రాజేందర్, అంగడి పరమేశ్వర్, రచన్,ప్రవీణ్,హరీష్, బాపు,శశిధర్,నందు, వెంకటి, పురుషోత్తం,రైతులు గంగారం,దోమకొండ బక్కన్న, కొల్లూరు భూమన్న, రాజు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఉత్తమ జీవితాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలి.

### - ఇంటర్ విద్య విద్యాధికారి నారాయణ

**సూర్య - కథలాపూర్**



మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి పూలే ఉత్తమ జీవితాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని గురు వారం ఇంటర్ విద్య విద్యాధికారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుసావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జూనియర్ కళాశాల ప్రాంగణంలో, ప్రయివేటు పాఠశాల కళాధార పబ్లిక్ పాఠశాల ప్రాంగణంలో ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి పూలే జీవితాన్ని ఉదహరిస్తు సమాజంలో మంచి పేరును తెచ్చుకోవాలని, విద్యార్థినీ విద్యార్థులు వార్షిక పరీక్షల దృష్ట్యా హాజారు శాతాన్ని పెంచుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఆనంతరం ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ ను, విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాదార పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ కరుణాకర్,ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## గ్రామ దేవతలకు ఘనంగా బోనాల మహోత్సవం

### - హాజరైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామంలో గ్రామ దేవతలైన పోచమ్మ పరివార దేవతలకు మహిళలు ఘనంగా బోనా లను నైవేద్యంగా సమర్పించారు. డప్పు చప్పుల మధ్య, ద్యావతి పూజారుల నృత్యాల నడుమ మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి,ఆలయంలో గ్రామ దేవత పోచమ్మ తల్లికి నైవేద్యంగా సమర్పించారు. ఇట్టి కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీనివాస్ గౌడ్,రమేష్ నాయక్, కడ రాజు యాదవ్, గంగాధర్ గౌడ్, మోహన్ రావు,మహిళలు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



వావిలాలపల్లి రామాలయంలో గత 16 రోజులా నుంచి ప్రతి రోజూ ఉదయం 6:గంటల నుంచి 8:30 వరకు తిరుప్పావై సేవ కాలం ధనుర్మాస వ్రత సందర్భంగా ప్రత్యేక పూజలు కార్యక్రమాలు ఆ తర్వాత వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరుగుతుంది. ఈనెల 10 తేది న వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం ఉంటుంది అని అలాగే ఈ నెల 12న శ్రీ గోధ రంగాణాధులు కళ్యాణం ఉదయం 10:30 గంటలకు ఉంటుంది అని రామాలయ దేవాలయం ప్రెసిడెంట్ మేచినేని అశోక్ రావు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు అందరూ అధిక సంఖ్య లో వచ్చి స్వామి వారి సేవ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీవీ రావు, ఆలయ ట్రెజరర్ పద్మ వెంకటేశం, డివిజన్ కార్పొరేటర్ వనజ అశోక్ రావు వెంకట్ రావు, అశోక్ రావు పాల్గొన్నారు.

## న్యాయమూర్తులను కలిసిన ఏ జి పి..

### - ఏజీపీగా బాధ్యతలు చేపట్టిన బొడ్డు ప్రశాంత్..

**సూర్య వేములవాడ**



వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన బొడ్డు ప్రశాంత్ కుమార్‌ను సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయిలు అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ గడ్డం లక్ష్మణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్‌గౌడ్, కే. విద్యాసాగర్‌రావు, రేగుల దేవేందర్, లింగాల నారాయణరావు, పురుషోత్తం, కిషోర్‌రావు, పొత్తూరి అనిల్‌కుమార్, పెంట రాజు, నేధురి అభిలాష్, బొడ్డు దేవయ్య, కందుల క్రాంతికుమార్, సుజాత, అన్నపూర్ణ, చంద్రిక పాల్గొన్నారు

## ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ లను కలిసిన ఎంపీఓ, కార్యదర్శులు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల పరిషత్ అధికారులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పట్టబదులు ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, మండలంలోని పలు సమస్యల పట్ల వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు గ్రామాలలో మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపినట్లు మండల పరిషత్ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారిని కే సుష్మ,గ్రామ కార్యదర్శులు హరికృష్ణ,వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## జ్యోతిభా పూలే గొప్ప సంఘ సంస్కర్త

**3సూర్య, చొప్పదండి**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్నకొండ లో ప్రధానోపా ధ్యాయులు దీక్షితుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మొదటి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం- సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలు,తమలపాకు పూలు పండ్లు తో సత్కరించారు. ఈ కార్యక్రమం నుద్దేశించి విద్యార్థులు, ఉపాధ్యాయులు సావిత్రి భాయి పూలే సేవలు కొనియాడారు. . విద్యార్థులు అమె అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మన్ కుమార్ , రాజమౌళి,గంగాధర్, హరిత, వెంకటేశ్వరరావు, ప్రార్ధన, శ్రీకాంత్, ఉమాదేవి , అనిత, లక్ష్మి, చంద్రశేఖర్ , పాఠశాల సిబ్బంది విజయ లక్ష్మి , విద్యార్థులు పాల్గోన్నారు.

### అన్ని ప్రభుత్వ పాఠశాలలో మహాత్మ జ్యోతిబా పూలే

# సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలి

**- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ :బొల్లం లింగమూర్తి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ రిషి కాన్వెంట్ స్కూల్ లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రా పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేసి, విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడాన్ని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆహ్వానిస్తున్నామన్నారు. భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, సమాజం కోసం మంచి చేద్దాం అనుకునే ప్రతి ఒక్కరు కూడా నడిచేది ముళ్ళ బాటలోనే, సాటి వారి కోసం బ్రతికే వారు చేయాల్సింది ఆ ఒంటరి ప్రయాణమే, ఆ ఒంటరి ప్రయాణంలో చిత్కారాలు లెక్కలేనన్ని అవమానాలు, ఉన్నకుడా అనుకున్నది సాధించాలని పట్టుదల ఆమెదన్నారు.పేదలకు మంచి చేయాలని ఆమె ఆకాంక్ష కోట్లాది గుండెల్లో కొలువైన దేవత గా నిలిచిపోయేలా చేసింది, ఎన్నో రకాల ఒడిదొడుకులు ఎదుర్కొంటూ మహిళలని చైతన్యం కలిగించి ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన సంఘసంస్కర్త అన్నారు. సావిత్రిబాయి పూలే చరిత్ర నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని వారి జీవిత చరిత్ర, తెలుసుకోవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు, సావిత్రిబాయి పూలే. అట్టడుగు వర్గాల, మహిళల హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను దిక్కరించాన్నారు. విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలీయంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభిం చిందన్నారు. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి, కుల వ్యవస్థ పునాదులను పెకలించి శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన ధీశాలి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం మానకొండూరు మండలం అధ్యక్షులు ముక్కెరసతీష్ కుమార్,తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంట అజయ్ పటేల్, నగేష్ ముదిరాజ్, మున్నూరు కాపు సంఘం కాపువాడ ప్రధాన కార్యదర్శి ఆకుల యాదయ్య, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి అలస వేణు గోపాల్, తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గారిగే కోటీశ్వర్, పార్లమెంట్ ఇంచార్జ్ కాల్వ మధుబాబు, కుమారస్వామి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మహిళా ఉపా ధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భ ంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ. నిర్మల మాట్లాడు తూ..సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని, ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. డా.జి. వేంకటరాజిరెడ్డి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తన సామాజిక బాధ్యతగా విశ్వసించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, మహిళా అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ఎంతో అవసరం

**సూర్య చొప్పదండి**




చొప్పదండి లోని మండల వనరుల కేంద్రంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల భాషలో ఇంగ్లీష్ ఒలంపియాడ్,లోకేషన్ పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు మాట్లాడుతూ ప్రపంచం ఒక కు గ్రామంగా మారుతున్న కాలంలో ఇంగ్లీష్ కమ్యూనికేషన్ అత్యవసరమైనదని తెలియజేశారు. ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో చొప్పదండి బాలుర ఉన్నత పాఠశాల నుంచి శ్రీ రుత్విక్, కైరునిస కదండి,బాలికల ఉన్నత పాఠశాల నుంచి భవ్య శ్రీ కావ్య. మోడల్ స్కూల్ నుంచి గౌతమ్, కేజీబీవీ నుంచి రమ్య, మను శ్రీ మొదటి ద్వితీయ స్థానాలకు ఎంపికయ్యారని వీరు జిల్లాస్థాయిలో జరుగుతున్న పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇ. ల్.టీ. సి. కన్వీనర్ శ్రీ సత్యనారాయణ మూర్తి,మండలంలోని ఆంగ్లం బోధించు ఉపాధ్యాయులు నర్సయ్య, శివప్రసాద్, శారద,సుధారాణి పాల్గొన్నారు.అలాగే తెలంగాణ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇ. ల్. టీ. సి. వారు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఆంగ్లం ఉపాధ్యాయ్యినీలు శారద,సుధారాణి లను శాలువాతో సత్కరించారు.

## విద్యుత్ వాహనాలతో వాతావరణ కాలుష్యం అంతం

**- డాక్టర్ శంకర్**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



మారుతున్న కాలంలో వాహనాల అవసరం పెరిగిపోయిందని, విద్యుత్ వాహనాలతో వాతావరణ కాలుష్యానికి అంతం పలకవచ్చని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శంకర్ అన్నారు. శుక్రవారం సింగపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యుత్ వాహనాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సేవలో ఇంజనీరింగ్ కళాశాల ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ బి. ఇంద్రనీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు లో సాంప్రదాయ ఇంధన వనరులు పెట్రోలు, డీజిల్ వలన వాతావరణ కాలుష్యము పెరుగుతున్నందున తద్వారా భూమి ఉష్ణోగ్రతలు పెరిగి మానవ జీవనానికి ప్రమాదం ఉన్నది కనుక విద్యుత్ వాహనాలదే భవిష్యత్తు అని అన్నారు. ఈ సదస్సులో కళాశాల రిజిస్టర్ వి. రాజేశ్వర రావు, డాక్టర్ యోగేష్ పుండలిక్, రాకేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో, సీఎం కప్ కిక్ బాక్సింగ్ పోటీలలో సాధన స్కూల్ విద్యార్థులకు పతకాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జ్యోతి నగర్లో గల సాధన స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో, కిక్ బాక్సింగ్ పోటీలలో ప్రతిభ చాటారు. కరీంనగర్లోని 'ఖేలో ఇండియా జూడో సెంటర్లో జరిగిన రాష్ట్రస్థాయి కెడిట్ జూడో పోటీలలో సుజల్ ప్రీతం ౦90 కేజీ విభాగంలో వెండి పతకాన్ని, ఎన్. శ్రీహర్ష (-90 కేజీ విభాగం),పి. ధీరజ్ (-81 కేజీ విభాగం) కాంస్య పతకాలను గెలుచుకున్నారని అలాగే, హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన సీఎం కప్ 2024 టోర్నమెంట్ లో సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ 9వ తరగతి విద్యార్థిని ఆర్. దేవర్షిత కిక్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించి వెండి పతకాన్ని గెలుచుకుందని పాఠశాల చైర్మన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ రావు దేవర్షితను ప్రత్యేకంగా అభినందించారు. "మా విద్యార్థి ప్రతిభ స్కూల్‌కు గర్వకారణం. ఇలాంటి విజయాలు మరింత స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయి" అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిహెచ్. శ్రీనివాస్ రావు విజేతలను అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "విద్యార్థుల కృషి, కోచింగ్‌తో సాధించిన ఈ విజయాలు జాతీయ స్థాయి పోటీలకు ప్రేరణగా నిలుస్తాయి" అని తెలిపారు. పతక విజేతలను హై స్కూల్ ప్రిన్సిపల్ వి. కుమారస్వామి, ప్రైమరీ హెచ్ఎం ధనలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి నరేందర్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయాలకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపల్స్, తల్లిదండ్రులు శుభాకాంక్షలు తెలిపారు.



## చొప్పదండిలో డీటీఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ

**సూర్య చొప్పదండి**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి ఆవరణలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుర్రాల శ్రీనివాసరెడ్డి- యు.వేణుగోపాల్ ల ఆధ్వర్యంలో 2025 సంవత్సర డి.టి.ఎఫ్. గోడ క్యాలెండర్ టేబుల్ క్యాలెండర్లు ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు వైద్యుల రాజిరెడ్డి , అతిథులుగా కానుగంటి రాజమౌళి జిల్లా ఉపాధ్యక్షుడు, సముద్రాల అంజయ్య జిల్లా కార్యదర్శి హాజరయ్యారు.రాజిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీస్ క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు నెరవేర్చి, కేజీబీవీ విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని కోరారు.ఉద్యోగ భద్రత లేని చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం సానుభూతి చూపాలి కానీ తొలగిస్తామని అనడం భావ్యం కాదన్నారు.ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బకాయి బిల్లులు త్వరగా విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డీ.ఏ లను త్వరగా విడుదల చేయాలని , పూర్తి మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల డి.టి.ఎఫ్. నాయకులు ఏం.శ్రీకాంత్, ఎం. శ్రీనివాస్ ,కే. శ్రీధర్ రెడ్డి ,పి.వీరేశం, ఎండి షరీఫ్, కృష్ణ ,సత్యనారాయణ, సమత ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో బీసీలు ముందడుగు వేయాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి పట్టణంలో ఆయన విలేకరులతో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మాట్లాడుతూ బీసీ విద్యార్థులు యువత మహిళలు సావిత్రిబాయిస్ఫూర్తితో సమాజంలో ముందడుగు వేయాలని పేర్కొన్నారు. బీసీలు అన్ని రంగాలలో ముందు ఉండి విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు. బీసీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నానని పేర్కొన్నారు. బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు, రాష్ట్ర మహిళా దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో పి ఆర్ టి యు టి ఎస్ శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షుడు ముంజాల హరికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలు సత్యలక్ష్మి శాలువాలతో సత్కరించారు. అనంతరం పి ఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ను మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని వేద వ్యాస హైస్కూల్లో మహిళా ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 149వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మల్యాల ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య ఆధ్వర్యంలో శ్రీమతి సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశి 2024-25 బ్యాచ్ డీలర్స్ రాష్ట్రపతి భవన్ సందర్శన

**సూర్య కొత్తపల్లి**

విజ్ఞాన యాత్రలో భాగంగా హైదరాబాద్ లోని రాష్ట్రపతి భవన్ ను సందర్శించడం జరిగింది. అక్కడ జరుగుతున్న ఉద్యనవన ఉత్సవలకు హాజరై, ఉద్యనవన తోటలను తిలకించడం జరిగింది. ఈ సందర్శనలో దేశి బ్యాచ్ ఫెసిలిటెటర్ జె. రాంచందర్ రావు, ఏఓ మమత మరియు దేశి డీలర్స్ పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థలో సావిత్రిబాయి పూలే పాత్ర చరిత్రాత్మకం

## - పర్శ హనుమాన్లు

**సూర్య సిరిసిల్ల టౌన్**

అనగారిన వర్గాల అభ్యున్నతి కొరకు,విద్యావ్యాప్తి కొరకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు అజరామారం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్శ హన్మాండ్లు హాజరై బీసీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ భారతదేశ విద్యా వ్యవస్థ కీలక మలుపులో సావిత్రిబాయి పూలే పాత్ర చరిత్రాత్మకం అన్నారు. బాలికల విద్యా కొరకు 52



పాఠశాలలను స్థాపించి విద్యావ్యాప్తికి కృషి చేసిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలేనని, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర సావిత్రిబాయి పూలేదన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. భారతదేశ తొలి ఉపాధ్యాయిని అయిన సావిత్రిబాయి పూలేకు భారతరత్న బిరుదు ఇచ్చి గౌరవించాలని పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బీసీల కొరకు ప్రత్యేకమైన ఓబిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని,తెలంగాణ రాష్ట్రంలో వచ్చే స్థానిక సమస్యలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేణి మల్లేష్ యాదవ్,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్,జిల్లా కమిటీ సలహాదారుడు తోట్ల రాముల యాదవ్,నాయకులు బచ్చు ప్రసాద్,నల్ల శ్రీకాంత్,సామల తిరుపతి,చిందం శ్రీధర్ తదితరు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతకు సావిత్రీబాయి పూలే కృషి

## - ఉమ్మడి కరీంనగర్ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం ఆయనమాట్లాడుతూచదువులతల్లి సావిత్రి బాయి పూలే గారు స్త్రీ విద్యకోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. స్త్రీ జాతి ఔన్నత్యం కోసం,అణచివేతకు గురైన కులాల స్వేచ్ఛ కోసం చేసిన త్యాగాలు మరువలేనివనీ నరేందర్ అన్నారు. మహిళా సాధికారిత కోసం సావిత్రీబాయి పూలే ఎంతగానో శ్రమించారని, భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు కావడం మహిళలే కాకుండా, ఈ దేశం గర్వించదగ్గ విషయం అని నరేందర్



అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా,విద్యను అభ్యసించాలని,పురుషులతో సమానంగా ఉద్యోగాలుచేయాలని, రాజకీయంగా రాణించాలని,అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేసిన గొప్ప వ్యక్తి సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. నాటి సావిత్రీబాయి పూలే కృషే నేడు మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వాలు మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగాలలో సరియైన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటుగా మహిళలకు ప్రత్యేకముగా విశ్వ విద్యాలయాలు,డిగ్రీ కాలేజీలు,జూనియర్ కాలేజీలు,గురుకుల పాట శాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తూపూకారి సత్తయ్య, ఇళ్ళందుల వెంకటేష్,కౌన్సిలర్స్ మారం కుమార్,కొండ కనుకయ్య,కొండ నర్సయ్య, సంఘ నాయకులు గోపు బాలరాజు,కనపర్తి సుధాకర్, మైలార ము రాము,సి హెచ్. రామస్వామి గౌడ్,కుంభం రవీందర్, మ్యానా రాజేష్, చేను హేలపతి,ఉయ్యాల భూమయ్య, మంతెన దుర్గేష్,బర్గుపెల్లి రామస్వామీ లతో పాటుగా పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సంఘసంస్కర్త, మహిళలందరికి స్ఫూర్తి ప్రధాత సావిత్రిబాయి పూలే.

### - ఘననివాళులు అర్పించిన ప్రిన్సిపాల్, హెచ్ఎం లు.

**సూర్య. ఇల్లంతకుంట.**

ఆధునిక భారత దేశ చరిత్రలోధృవతార,ఆడపిల్లల చదువు కోసం నిరంతరంపాటు పడిన చైతన్య మూర్తి,సామాజిక ఉధ్యమకారిణి, తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు,గొప్ప సంఘసంస్కర్త, మహిళల ందరికీ స్ఫూర్తి ప్రదాత సావిత్రి భాయి పూలే అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం,మండల విద్యాధికారి శ్రీనివాస్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం లు మేకల పావని, ప్రేమలత,లు అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమెను స్మరించుకుంటూ కళాశాల, ఇల్లంతకుంట,గాలిపల్లి,పెద్ద లింగాపూర్, వల్లంపట్ల, కందికట ్కారు, ఆనంతారం, రేపాక, అనంతగిరి, పోత్తురు,వేలిజీపూర్,అన్నీ గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల అవరణల్లో ఆమె చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితాంతం బాలికల విద్య కొరకు స్త్రీ సంక్షేమం కొరకు ఎన్నో విధాల కృషి చేసిందని ఆమె జీవితం ఆదర్శప్రాయమైందని,ఆమె చూపిన బాటలోనేటి బాలికలు నడిచి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయురాళ్ళను శాలువాలు కప్పి సన్మానించి మహిళ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోబి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్,ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రేవోజు సాధనందం, ఉపాధ్యాయులు అశోక్ రెడ్డి, శ్రీనివాస్ నాగరాజు యాద రవి మహిళా ఉపాధ్యాయురాలు సునీత పద్మ సునీత పాల్గొన్నారు.



## స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే

### - మున్సిపల్ కమిషనర్ లావణ్య

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

దేశంలో బాలికల విద్యకు స్ఫూర్తి ప్రదాత, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మున్సిపల్ కమిషనర్ దుబ్బాక లావణ్య అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ కుటుంబాలలో బాలికల విద్యను ప్రోత్సహించాలని, ఒక మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం మొత్తాన్ని విద్యావంతులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వనజ కుమారి మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. దేశంలో మహిళల విద్యకు అంత ప్రాధాన్యత లేని రోజుల్లో సావిత్రిబాయి పూలే బాలిక విద్య కోసం పోరాడారని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే జీవితం మహిళలందరికీ ఆదర్శప్రాయమని ఆమె కొనియాడారు. సావిత్రి బాయి పూలే జన్మదినం సందర్భంగా కళాశాల లో చదువుతున్న విద్యార్థినులకు స్టడీ అవర్స్ లో భాగంగా రెండు నెలల పాటు ఉచిత అల్పాహారం అందించే మంచి కార్యక్రమాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ స్వంత డబ్బులతో విద్యార్థినులకు అల్పాహారం అందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక , అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై శ్రీనివాస్ తో పాటు కళాశాల అధ్యాపకులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





## సమ సమాజ నిర్మాణమే సావిత్రిబాయి పూలే లక్ష్యం

### - మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్ లో మహాత్మ సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి,మాజీ జెడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి,టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొని మహాత్మా సావిత్రిబాయి పూలే కి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ మహాత్మ సావిత్రిబాయి పూలే మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా మహిళా విద్య వల్ల సహకారం అవుతుందని విశ్వసించి ఆనాడే మహిళలు ధైర్యంగా మాట్లాడకపోవడం,విద్య కోసం బయటకు రాలేని పరిస్థితులలో మహిళల కోసం ప్రత్యేకమైన పాఠశాలలను నెలకొల్పి మహిళా విద్య అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈరోజు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతున్న మహిళా ఉపాధ్యాయులందరికి మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

### - మహిళ ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య వేములవాడ**

సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని (జనవరి 3వ తేదీ) మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని




రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రీబ ాయి పూలే జయంతి ఉత్సవాలనీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పనిచేస్తున్న మహిళ అధ్యాపకులని ప్రిన్సిపల్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ వి. అంజయ్య, అధ్యాపకులు ఆర్.శేఖర్, వి.జయ భారత్ రెడ్డి, ముత్యాల మహేందర్ రెడ్డి, ఎస్. దేవయ్య, జి.అశోక్, యు.రవీందర్, ఎన్.గోపి, ఇ.మహేందర్, ఎస్.సంతోష్, వి.శ్రీనివాస రావు, లత, మంగమ్మ, అరుణ, స్వప్న, జ్యోతి, దీపిక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో సావిత్రి బాయి పూలే జయంతిని శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయు రాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి అణగారిన వర్గాల మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంట అజయ్ పటేల్, రాష్ట కార్యదర్శి తవుటం సత్యం, సిరిసిల్ల టౌన్ ప్రెసిడెంట్ దొంతుల చంద్రం, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేష్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మొగిలి కర్ణాకర్, ఉపాధ్యక్షులు చెట్టుపల్లి నరేష్ , సోమిశెట్టి వెంకటేష్ పటేల,రాజశేఖర్, బాపురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో 2025 క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీవోల సంఘం యొక్క 2025 సంవత్సరపు జిల్లా వాల్ క్యాలెండర్ ,2025 కరీంనగర్ అర్బన్, రూరల్ టేబుల్ క్యాలెండర్ లను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో ఉద్యోగులు చేస్తున్న కృషి అనిర్వచనీయమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కి విస్తృతమైన అధికారాలు ఉన్నప్పటికీ,అధికారాన్ని ప్రదర్శించకుండా మమకారంతో ఉద్యోగులను ప్రోత్సహిస్తూ చిరు ఉద్యోగులనే చిన్న చూపు లేకుండా అభిమానాన్ని ప్రదర్శిస్తూ ఇటు అధికారులను ఆటు ఉద్యోగులను సమన్వయపరుస్తూ ప్రభుత్వం



ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని విధంగా అట్టి సంక్షేమ ఫలాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఉద్యోగుల సమస్యలు అయితేనేమి ప్రజల సమస్యలు అయితేనేమి చిరునవ్వుతో చిటికెలో పరిష్కరించగల సామర్థ్యం ఉన్న స్థితప్రజ్ఞురాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ , ఆర్డిఓ మహేష్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ బి. లక్ష్మణ్ కుమార్ లకు బొకే పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు టీజీఓ అధ్యక్ష కార్యదర్శులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ అరవింద్ రెడ్డి లక్ష్మీనరసింహారావు గడ్డం సుధాకర్ కేంద్ర సంఘం నాయకులు ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మేందర్ సింగ్ నాయకులు రవీందర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు రూరల్ అధ్యక్షులు వాస్తవిగౌడ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ మహిళ నాయకులు శారద శైలజ సునీత రాధిక హరిప్రియ లత నాయకులు రమేష్ గౌడ్ మన్మిత్ సింగ్ అక్బర్ పత్తేం శ్రీనివాస్ తిరుమల్ రావు కరుణాకర్ లవ కుమార్ కమలాకర్ అజయ్ మహేష్ రేవంత్ అజ్గర్ భీమ్ రావు రాజేశ్వరరావు భుమయ్య పాండురంగ జగన్ గౌడ్ బల్బీర్ సింగ్ ఉద్యోగులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 లో సత్తా చాటిన జెడ్పిహెచ్ఎస్

# ఎల్ఎండి కాలనీ విద్యార్థులు

**సూర్య తిమ్మాపూర్**

సీఎం కప్ 2024 లో జెడ్పిహెచ్ఎస్ ఎల్ఎండి కాలనీ విద్యార్థులు సత్తా చాటినారు. డిసెంబర్ 7 నుండి ఈనెల రెండు వరకు గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో వివిధ క్రీడాంశాలలో మంచి ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుపొందిన టువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పిడి బస్సీలాల్, క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయపాల్ రెడ్డి ,ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి, అశోక్ రవి, సుశీల ,విజయ దేవి, సంపత్ కుమార్ ,లచ్చమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.




# మహిళల పోరాట పటిమకు ప్రతీక సావిత్రిబాయి పూలే

**సూర్య, హుజురాబాద్**

ఆనాటి సమాజంలో అసమానతలపై సావిత్రి బాయి పూలే చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, మహిళల పోరాట పటిమకు ఆమె ప్రతీక గా నిలుస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మహిళల విద్యాభ్యాసం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. మహిళలు చదువుకుంటే సమాజం బాగుపడుతుందని, అందుకే మహిళ విద్యకు ఆమె ప్రాముఖ్యత ఇచ్చి, చేసిన కృషి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి



కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, రాష్ట్ర ఎస్సి, ఎస్టి అట్రాసిటీ ఆఫ్ కన్వీనర్ తిప్పారపు సంపత్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఎండి. ఖలీద్ హుస్సేన్, హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, పట్టణ సిఐ తిరుమల్ గౌడ్, మేకల తిరుపతి, సొల్లు బాబు, ఖాజీపేట శ్రీనివాస్, చందుపట్ల జనార్ధన్, చల్లూరి రాహుల్, కో ఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, ఈశ్వర్ రెడ్డి, ఎండి. అలీం, ఎండి. జలీల్, యేముల పుష్పలత, ఎండి. అఫ్జర్, ఎండి. తౌసీఫ్, రియాజ్, బండారి సదానందం, శేఖర్, యువజన నాయకులు మేకల రాజ్ కుమార్, గోస్కుల నాగమని, జమదగ్ని, తుమ్మనపల్లి కుమార్, వెంకట్, ఇల్లందుల రమేష్, రమేష్, సందీప్, చందు, బండ నవీన్, రేవంత్, సొల్లు సునీత తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...**

హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ ఆంజనేయ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, అధ్యాపకురాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ మండల కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**

బిసి ఆజాది యూత్ ఫెడరేషన్ హుజురాబాద్ కార్యవర్గం శుక్రవారం నిర్మించినట్లు యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం హుజురాబాద్ లో బిసి లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల హక్కుల సాధన కోసం మహనీయుల స్ఫూర్తితో వెనుకబడిన కులాల గొంతుకగా బిసి ఆజాదీ యూత్ ఫెడరేషన్ కృషి చేస్తుందని అన్నారు. కార్యవర్గం క్రియాశీలకంగా పని చేస్తూ, బిసి హక్కుల సాధనలో నిర్విరామ సేవలందించాలని సూచించారు.

**మండల కార్యవర్గం ఎన్నిక...**

అధ్యక్షులుగా పెరుమాండ్ల కోటేశ్వర గౌడ్, ఉపాధ్యక్షులుగా కందుకూరి భాస్కరా చారి, ప్రధాన కార్యదర్శిగా వేముల రమేష్, కార్యదర్శిగా కట్ల రవీందర్, ప్రచార కార్యదర్శిగా దాసరి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ గా కోలా సాయి కుమార్, సోషల్ మీడియా కో కన్వీనర్ గా చిదురాల శ్రావణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పత్తిపాక భావన ఋషిలు నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుడికాల భాస్కర్, జిల్లా కన్వీనర్ చిలకమారి శ్రీనివాస్, తిరుపతి గౌడ్, బోయిన సంపత్, రావుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఓసి ని పంపిణీ చేసిన ప్రణవ్

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంకు చెందిన నీల సుదర్శన్ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్నాడు. తెలంగాణ ప్రభుత్వానికి, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎల్ఓసి రావడం జరిగింది. వీణవంక మండల కేంద్రానికి చెందిన నీల సుదర్శన్ కు ఎల్ఓసి రూ. 75,000 లను శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి. సాహెబ్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, గడ్డం కుమార్, కంకణాల జగదీష్ రెడ్డి, సుంకరి రమేష్, పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయునీలకు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల హెచ్ఎం ఈ. అనురాధ తోటి మహిళా ఉపాధ్యాయునీలను ఘనంగా సన్మానించారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్:**

మానకొండూర్ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలో బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి.వి. రామకృష్ణారావు పాల్గొని కేక్ కోయించి శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకలో మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండింటి శ్యాముల్, బోడ రాజశేఖర్, పిట్టల శ్రీనివాస్, అంతగిరి ప్రశాంత్, శ్రీనివాస్, సతీష్,తదితరులు ఉన్నారు.



## జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణం

**- సిఐ ప్రకాష్ గౌడ్**

**సూర్య, చొప్పదండి**

జ్ఞానమే ఆడపిల్లలకు నిజమైన ఆభరణమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ కళాశాలలో ఎస్సై గొల్లపెల్లి అనూష ఆధ్వర్యంలో మహిళల రక్షణ– సైన్సు–డ్రగ్స్ మూఢనమ్మకాలు నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐ ప్రకాష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని సూచించారు. దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్, మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఓం ప్రసాద్, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు గనులలో కనీస సౌకర్యాలు కల్పించాలి

## - సి2 క్వార్టర్‌లను మెరుగుపర్చాలి

## - ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్ లలో ఉద్యోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు సింగరేణి అధికారులను కోరారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం శుక్రవారం స్థానిక రామగిరి అతిథి గృహంనందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు తో గుర్తింపు సంఘం ఏఐటియుసి యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఏరియా బ్రాంచ్ సెక్రటరీ యం.రామచంద్రరెడ్డి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. గుర్తింపు సంఘం అంశాలలో భాగంగా ఓసీపీ-1 ప్రాజెక్ట్ సైలో బంకర్ నుండి ఎస్ఎంఎస్ ప్లాంట్ వరకు లైటింగ్, రోడ్డును మెరుగుపరచాలని, సైలో బంకర్ దగ్గర గ్రీన్ క్లాత్ తో డస్ట్ నివారించాలని, ఓసిపి-2 ప్రాజెక్ట్ యంఎస్ఎఫ్ వర్క్ షాప్ లో ఉన్న అన్ని సెక్షన్లకు కలిపి ఒకే చోట విశ్రాంతి గదిని నిర్మించాలని, ఓసిపి-2 ప్రాజెక్ట్ సైట్ ఆఫీస్ ముందు ఉన్న సర్వీసింగ్ స్టేషన్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని, ఏఎల్ పి గనిలో త్రీ సీం పిఈ 1, 2 వద్ద రెస్ట్ షెల్టర్స్, నీటి సదుపాయం, కన్వేయన్స్ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఓసిఎం-1 ఉపరితల గనిలో అన్ని సెక్షన్ల యందు టెక్నీషియన్స్, జనరల్ మజ్దూర్ ల ఖాళీలను పూర్తిగా భర్తీ చేయాలనీ, అడ్రియాల లాంగ్ వాల్ మైన్ ఎమ్మార్సీఎల్ఎస్ -1 డిసెం బార్కింగ్ స్టేషన్ వద్ద క్యూలైన్, షెల్టర్ ఏర్పాటు చేయాలనీ, సెంటినరీ కాలనీ లోని సి-2 క్వార్టర్స్ కు ప్రతి ఇంటికి సింటెక్స్ వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయాలని, ఓసిఎం -1



ఆటో వర్క్ షాప్ రూఫ్, సైడ్స్ మరమ్మతు చేయాలని, సెంటినరీ కాలనీలోని పాత రోడ్ల స్థానంలో నూతన రోడ్లను నిర్మించాలని, అడ్రియాల లాంగ్ వాల్ గని నుండి ఓసిపి-1, 2 లకు సర్ఫేస్ కొరకు ఫేస్ -1 క్రింద 60 మందికి నోటీసులు వేశారని, మిగతా వారిని కూడా వెంటనే నియమించాలని కోరారు. ప్రాతినిధ్య సంఘం అంశాలు ఓసీపీ -2 లో వాషింగ్ పిట్ ను 2014 లో సుమారు 34 లక్షలతో నిర్మించారు కానీ ఉపయోగంలోకి తీసుకోలేదు దానికి కావలసిన సదుపాయాలను సమకూర్చి వెంటనే ప్రారంభించాలి. అడ్రియాల లాంగ్ వాల్ గనిలో పనిచేస్తున్న పంప్ ఆపరేటర్లకు 8 పి.ఎం షిఫ్ట్ ని పెట్టాలి. సెంటినరీ కాలనీ లో డ్రైనేజ్ ఓపెన్ ఉండడం వల్ల పందులు స్వైర విహారం చేస్తూ ఇబ్బంది పెడుతున్నాయి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయాలి. రాణి రుద్రమదేవి స్టేడియంలో గల సీఈఆర్ క్లబ్ పక్కన డైనింగ్ హాల్, బాత్రూంలు ఏర్పాటు చేయాలి. సెంటినరీ కాలనీ లో 2500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి ఒక్కటే ఆర్వో ప్లాంట్ ఉంది మరో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలి. సెంటినరీ కాలనీలో మరుగుదొడ్లు లేక కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు వెంటనే సులబ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయాలి. అడ్రియాల లాంగ్ వాల్ గనికి బెల్లంపల్లి నుండి ఉద్యోగులు డ్యూటీ కి రావడానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి. తద్వారా బెల్లంపల్లి, మంచిర్యాల, శ్రీరాంపూర్, గోదావరిఖని నుంచి బస్సు ద్వారా ప్రయాణం చేసే కార్మికులకు సరైన సదుపాయంలో డ్యూటీ కి సురక్షితంగా చేరుకునే అవకాశం ఉంటుంది. ఓసీపీ-2 లో డంపు యార్డు కు ఆరు, ఏడు కిలోమీటర్లు డంపర్లు ఓబి పోయడం వల్ల సమయం వృధా అవుతుంది. రిపేర్ వేబిల్ అండ్ డీజిల్ ఖర్చు అధికమవుతుంది, ఓబి కొరకు రెండు కొత్త క్రషర్లు కొనుగోలు చేసినట్లయితే డీజిల్ డంపర్ రిపేరబుల్ ఖర్చులు 60 నుంచి 70 శాతం ఆదా చేయవచ్చు, రెండు కొత్త క్రషర్లను కొనుగోలు చేయాలి. సిహెచ్ పి లో దుమ్ము విపరీతంగా లేస్తుంది, దుమ్ము ధూళి నుండి కార్మికులను, పరిసర ప్రాంతాలను రక్షించడం కొరకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలి. ఓసీపీ -1 సి హెచ్ పి కి వచ్చే లారీలకు ఇన్ అవుట్ మార్గాన్ని విడిగా ఏర్పాటు చేయాలి, చెక్ పోస్ట్ లో ఇద్దరు గార్డ్స్, రెండు కంప్యూటర్లను ఏర్పాటు చేయాలి. మొదలగు అంశాలపై చర్చించారు. అలాగే గత నిర్మాణాత్మక సమావేశం లోని అంశాల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా జిఎంలు నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు డి.టి.రావు, ఎస్.విజయ్ రాఘవ, భాస్కర్ రాజు, జి.తిరుపతి, ఎ.రామారావు, సాయికృష్ణ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ లు కొలిపాక నాగేశ్వరరావు, సిహెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, సీహెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, ఐఈ డిజియం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, రఘురాం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబిరుద్దీన్, పర్చేజ్ అధికారి ఇ.నాగేశ్వర రావు, సీనియర్ పిఒ మతీన్ హుస్సేన్, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీజకు ఆత్మీయ సత్కారం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాకతీయ మెడికల్ కళాశాలలో మెడికల్ పీజీ సీటు సాధించిన నాగేపల్లి గ్రామానికి చెందిన పూదరి శ్రీజగౌడ్‌ను శుక్రవారం బీఆర్ఎస్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు శాలువాతో సత్కరించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ కుమార్తె అయిన శ్రీజగౌడ్‌కు స్టేట్ ర్యాంక్ 1081 ర్యాంక్ రాగా బుధవారం వెలువడిన మెడికల్ పీజీ ఫలితాల్లో కాకతీయ మెడికల్ కళాశాలలో అర్థోపెడిక్ విభాగంలో సీటు సాధించగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్, మాజీ వైస్ ఎంపీపీ కాపురవేన శ్రీదేవిభాస్కర్, మాజీ సర్పంచులు కొండవేన ఓదెలు, బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ మేడగోని రాజన్న, నాయకులు ఆసం తిరుపతి, గద్దల శంకర్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ఆశాకుమారి, అశ్విని, వాణి తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శుక్రవారం సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మహనీయుల జయంతి వేడుకను మండలంలో ప్రథమంగా నిర్వహించడం ప్రారంభించిన సామాజిక కార్యకర్త, దళిత సంఘం నాయకులు చిప్పకుర్తి సత్యనారాయణకు శాలువా కప్పి ఘనంగా నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సత్యనారాయణ కమాన్ పూర్ మండలంలో మహనీయులైన మహాత్మా జ్యోతి రావు పూలే, సావిత్రి బాయి పూలే జయంతి, వర్ధంతి వేడుకలును నిర్వహించడం ప్రారంభించినారన్నారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మాజీ ఎంపిటిసి పిల్లి చంద్రశేఖర్, నాయకులు రాణవేణ లక్ష్మీనారాయణ, దాసరి రామస్వామి, నక్క శంకర్, అంబటి కనకయ్య, చాట్ల రాయమల్లు, మల్లా రపు అరుణ్ కుమార్, సామ్రాట్ రాజేష్, చిప్పకుర్తి శ్రీనివాస్, రాణవేణ రమేష్, చిప్పకుర్తి అరవిందలు పాల్గొన్నారు.

## డిజిఎంగా పదోన్నతి పొందిన లక్ష్మీనారాయణకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-1 డివిజన్‌లోని జీవిటిసి ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న ఇనుగాల లక్ష్మీనారాయణ డీజీఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా పలువురు బొకేలు అందచేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ శంకరయ్య, ఆకునూరి బాలంకూస్, ఐరేని ఉదయ్ కుమార్, బొచ్చు శంకర్, పొన్నం సదయ్య, పలకపాటి రాములు ,గిటుకు శ్రీనివాస్, సారయ్య, ఆకుల వెంకన్న, సురేష్, మోహన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించారు.

## రత్నాపూర్ పేరును యధావిధిగా కొనసాగించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గతంలో రత్నాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పేరును ఇదే విధంగా కొనసాగించాలని తాజా మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమపీవీరావు కోరారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల కు శుక్రవారం వినతి పత్రం అందించారు. రామగిరి మండలంలో ఏర్పాటు చేస్తున్న సహకార సంఘంకు రత్నాపూర్ పేరును కొనసాగించాలని కోరారు. రత్నాపూర్ మేడిపల్లి శివారులో సుమారు 3వేల ఎకరాల భూమి ఉందని ఆమె తెలిపారు. గతంలో ఇక్కడ రత్నాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను కమాన్ పూర్ సంఘంలో కలిపిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. తిరిగి రత్నాపూర్ పేరుతో కొనసాగించాలని కోరారు. దీనికి సంబంధించి గతంలో పాత పాసుబుక్కులు, రసీదులను వినతి పత్రానికి జతపరిచినట్లు తెలిపారు.

## మహిళా ఉపాధ్యాయులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళా విద్యకు సావిత్రీబాయి పూలే చేసిన సేవలకు గుర్తింపుగా సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పండుగలా నిర్వహించుకోవాలని, ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల చేసిన సేవలను కొనియాడుతూ సెంటనరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగ రాజ కుమారి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, రమణారెడ్డి, కళాధర్ రెడ్డి, కాట సత్యం పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఇందిరా, రజిత అనిషా, జ్యోతి, స్వాతి, సౌమ్య అపూర్వ, వసంత, కోమలత, సౌజన్య, బిందు,మౌనిక ,కావ్య, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీ.ఆర్ టీ. యూ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



పీ.ఆర్.టీ.యూ టీ. ఎస్ కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ చేతుల మీదుగా ఆ సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కమాన్ పూర్ మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి వేగోళపు సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాంపల్లి రాజ్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మెరుగు రాజమౌళి మరియు సంఘ రాష్ట్ర,జిల్లా, మండల బాధ్యులు మరియు సంఘ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ

**సూర్య మంథని**



బాలికల ఉన్నత పాఠశాల మంథనిలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాతల సహాయంతో అల్పాహారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత పంపిణీ చేశారు ఇదే పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు చౌడారపు శ్రీనివాస్ వారి తల్లి జ్ఞాపకార్థం నెల రోజుల పాటు 50 మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందించారు. అదేవిధంగా మల్హర్ మండల్ లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గజాడి మహేష్ 50 మంది విద్యార్థులకు ఐదు రోజులకు సరిపడా అల్పాహారాన్ని అందించారు. వాటిని ఈరోజు విద్యార్థులకు అందజేయడం జరిగింది. విద్యార్థులకు సాయంత్రం ఐదున్నర వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున అల్పాహారం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని దాతల దృష్టికి తీసుకురాగా వారు అల్పాహారాన్ని అందించడం జరిగింది. అల్పాహారం అందించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, మహేష్ కు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు సోషల్ మీడియాలో సింగరేణిపై దుష్ప్రచారం చేస్తే ఇక కఠిన చర్యలు

## - సీఅండ్ఎండీ బలరాం, డైరెక్టర్ (పా) జీవి రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు ఎవరైనా సోషల్ మీడియా లో సంస్థ పై దుష్ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్(పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి లు హెచ్చరించారు. ఈ సందర్భంగా సర్క్యులర్ జారీ చేశారు. కొంతమంది ఉద్యోగులు వాట్సాప్ గ్రూప్‌ల వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అవమానకరమైన/అసహ్యకరమైన/ఆక్షేపణీయ సందేశాలను పోస్ట్ చేస్తున్నారని, అవలంబించిన విధానాలు/నిర్ణయాలు/చర్యలు అవాంఛనీయమైనవని, నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని



విమర్శిస్తున్నట్లు యాజమాన్యం దృష్టికి వచ్చిందని అన్నారు. మెసేజ్‌లు చూడకుండా, ధృవీకరించకుండా సందేశాలు వాట్సాప్ గ్రూప్‌లలో ప్రసారం చేయబడుతున్నాయి. ఈ విషయంలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఇటువంటి అవమానకరమైన/అసహ్యకరమైన/ అభ్యంతరకరమైన సందేశాలను పోస్ట్ చేయడం సంస్థ యొక్క ప్రతిష్టను దెబ్బ తీయడం గుర్తించిందన్నారు. సంస్థ అనుసరిస్తున్న విధానాల గురించి సాధారణ ప్రజలలో తప్పుడు సంకేతాలను పంపుతుందని గమనించాలని కోరారు. కంపెనీ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు వర్తించే కంపెనీ స్టాండింగ్ ఆర్డర్‌లలోని క్లాజు 25.0లోని 25.23 మరియు 25.40 సబ్‌క్లాజుల ప్రకారం దుష్ప్రవర్తన చర్యగా పరిగణించబడతాయని కూడా గమనించాలని కోరారు. ఉద్యోగులందరికీ గనులలో నోటీసు బోర్డు లలో ఈ విషయాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ లో ప్రదర్శించాలని అన్నారు.

## సావిత్రి బాయి పూలేకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య, ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో విద్యా వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికిమాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ వారి ఆశయ సాధనకు పునరంకితం కావాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేడారం సింగల్ విండో ఛైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి, మాజీ సర్పంచ్ పూసుకూరి జితేందర్ రావు, మాజీ మార్కెట కమిటీ ఛైర్మెన్ గుర్రం మోహన్ రెడ్డి, మాజీ ఎం పి టీ సీ లు మిట్ట తిరుపతి, తుమ్మల రాంబాబు, ఆవుల వేణు, కూరపాటి శ్రీనివాస్, ఫ్యాక్స్ వైస్ ఛైర్మెన్ సమంతుల రాయమల్లు, మాధవ రావు, ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో భజన సప్తాహ మహోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానములో ఈ నెల 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు భజన సప్తాహ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో రాజ్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి రోజు నిత్యం భజన అన్నదానం నిర్వహించడం జరుగుతుందని, కావున భక్తులందరూ శ్రీ లక్ష్మీనృసింహ స్వామి వారిని దర్శించి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## జర్నలిస్ట్ కుమారుడిని పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య, ధర్మారం**



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు దేవి రాజ మల్లయ్య చిన్న కుమారుడు దేవి సిద్ధార్థ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు జితేందర్ రావు, గుర్రం మోహన్ రెడ్డి, ఆవుల వేణు, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, కార్యకర్తలు ఉన్నారు.

## జూలపల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సనత్ కుమార్

**సూర్య, జూలపల్లి**



జూలపల్లి ఎస్సైగా సిహెచ్.సనత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల టౌన్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న సనత్ కుమార్ జూలపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలం దరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ,సమస్యలు పరిష్కరిస్తూ, శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, ప్రజలందరు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే సహించబోమని ముఖ్యం గా యువత చేడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఎటువంటి ఫిర్యాదులు చేయడానికైనా నేరుగా పోలీస్టేషన్‌కి వచ్చి పిర్యాదు చేయాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైకి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, వ్యాపారస్తులు కోలేటి అంజన్న,కోలేటి వేణు తల్లి కోలేటి సుశీల ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం పలువురు కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సుశీలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్, గణపతి, శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోలేటి సురేష్, గణపతి, లక్ష్మీనారాయణ, కోలేటి శివకుమార్, ఉమ్మడి మండల సీనియర్ పాత్రికేయుడు ఆనంద్ బాయ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## గుంజపడుగు, వెంకటాపూర్‌లో కొత్తగా సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి

**- డీసీఓకు వినతి పత్రం అందజేసిన సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**సూర్య, మంథని**



ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండలం గుంజపడుగు, వెంకటాపూర్ గ్రామాల్లో కొత్తగా సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, పాలక వర్గ సభ్యులు పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల కు వినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాల సంఖ్యను పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో గురువారం కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు అధ్యక్షతన జిల్లా సీఈఓ సత్యనారాయణ రావు, పెద్దపల్లి డీసీఓ శ్రీమాల, కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల డీసీఓలు, సహకార సంఘాల పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మంథని మండలంలో నూతనంగా గుంజపడుగు, వెంకటాపూర్ గ్రామాల్లో సహకార సంఘాలు ఏర్పాటు చేసి రైతులకు సంఘ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. సింగిల్విండో చైర్మన్ వెంట సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్స్ ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, గడ్డం పోచం, కొత్త శ్రీనివాస్, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, దేవళ్ళ విజయ్ కుమార్, సంఘ సెక్రటరీ మామిడాల అశోక్ కుమార్ ఉన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**సూర్య, మంథని**



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంథని మున్సిపల్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల బాలిక, మరియు మహిళల విద్య కొరకు సావిత్రి బాయి అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్స్ కుర్ర లింగయ్య, చొప్పకట్ల హనుమంతు, వి.కె రవి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



8వ కాలనీ లోని సింగరేణి పాఠశాల యందు సావిత్రి పూలే బాయి జన్మదిన దినోత్సవం పురస్కరించుకొని "మహిళా ఉపాధ్యాయ దినోత్సవ " వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయునిలను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ఎన్.సుందర్ రావు మాట్లాడుతూ మహిళా సాధికారత మరియు సమాజంలో ఉపాధ్యాయిని యొక్క పాత్ర, సావిత్రి పూలె గారి జీవిత విశేషాలు, గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అనియత విద్య బోధకుల సమావేశం విజయవంతం చేయండి

**సూర్య, మంథని**



ఈనెల 5న అనియత విద్య పర్యవేక్షకులు బోధకుల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ స్టేట్ నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్స్ అండ్ ఇన్స్ట్రక్టర్స్ అసోసియేషన్ నాయకులు మాడుపోజు వెంకటరాజం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5న ఆదివారం కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో అనియత విద్య బోధకుల ఉద్యోగ సాధన కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అనియత విద్య బోధకులు తప్పనిసరిగా ఈ సమావేశంలో హాజరు కావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు సమ్మిరెడ్డి ప్రధాన కార్యదర్శి నజీర్ అహ్మద్ ముఖ్య అతిథులుగా హాజరైతునట్లు ఆయన పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో విద్య బోధకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కొండచిలువను రక్షించిన ఫారెస్ట్ అధికారులు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జిల్లా కేంద్రానికి సమీపంలోని దరూర్ వాగులో వలకు చిక్కుకొని ఉన్న కొండచిలోనూ అటవీ శాఖ అధికారులు కాపాడి దాన్ని సురక్షిత ప్రాంతంలో వదిలిపెట్టారు. శుక్రవారం జిల్లా అటవీ శాఖ అధికారి ఎం.రవి ప్రసాద్ కు అందిన సమాచారంతో వెంటనే స్పందించిన ఆయన దానిని రక్షించి సురక్షిత ప్రాంతంలో వదలాలని తన సిబ్బందిని ఆదేశించారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, స్ట్రైకింగ్ ఫోర్స్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చైతన్య, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ లు వాగు వద్దకు చేరుకొని కొండచిలువను వల నుండి తీసి రక్షించి దాన్ని సమీప చల్ గల్, తాటిపల్లి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు.

## మూఢనమ్మకాల నిర్మూలన పై కళాజాత ప్రదర్శన

**- గ్రామంలో మూఢనమ్మకాలపై "సూర్య" కథనం**

**- ఆలస్యంగా నైనా స్పందించిన అధికారులు**

**- జిల్లా ఎస్పీకి,సూర్య పత్రికకు గ్రామస్తుల కృతజ్ఞతలు**

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ధర్మాజీ పేటలో గ్రామంలో ఒకే నెలలో ఇద్దరు యువతులు ఆత్మహత్య చేసుకోవడం పట్ల గ్రామాల్లో నెలకొన్న మూఢనమ్మకాల విశ్వాసంపై "సూర్య" దినపత్రిక డిసెంబర్14న "అసలేం జరుగుతుంది ఆ ఊరిలో..?"ఒకే నెలలో ఇద్దరూ యువతుల ఆత్మహత్య..బలవన్మరణమా లేక మూఢనమ్మకమా, గ్రామంలో చర్చనీ యమాంశంగా మారిన మరణాలు" అనే శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఇట్టి కథనానికి స్పందించిన జిల్లా ఇంటలిజెన్స్ విభాగం అధికారులు గ్రామంలో ప్రత్యేక నిఘా వ్యవస్థతో సమాచారం సేకరించి, గ్రామంలో మూఢనమ్మకాలు ప్రభలుతున్న విషయాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో,స్పందించిన ఆయన గ్రామంలో మూఢ నమ్మకాల నిర్మూలన కోసం ప్రజా చైతన్యాన్ని తీసుకువచ్చే విధంగా పోలీస్ కళాబృందం చే శుక్రవారం రాత్రి కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు మూఢనమ్మకాల నిర్మూలన, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు,గంజాయి నిర్మూలన, సామాజిక రుగ్మతలు వంటి అంశాలపై ప్రజలకు, యువకులకు పాటల ద్వారా పోలీస్ కళాకారులు చైతన్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆలస్యంగా నైనా అధికారులు స్పందించి, గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని,ఇట్టి అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన "సూర్య" దినపత్రికకు అలాగే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కి,పోలీసు కళా బృందానికి, గ్రామ యువకులు, నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమ్మతనాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రీబాయి పూలే

## - దేశానికి వెలుగులు అందించిన మహనీయురాలు సావిత్రిబాయి
## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



తల్లి అనే అమ్మతనాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి సావిత్రీబాయి పూలే అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల కళాశాలలో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు సావిత్రీబాయి పూలే చరిత్ర పుస్తకాలను పంపిణీ చేసి, మహిళా అధ్యాపకులకును సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి అనే గొప్ప అవకాశాన్ని ఏ ఆడబిడ్డ వదులుకోదని, అలాంటి మాతృత్వాన్ని సైతం లెక్క చేయకుండా దేశంలోని పేద పిల్లలంతా తన పిల్లలుగా బావించి చదువులు నేర్పించిన గొప్ప మహిళ అని ఆయన కొనియాడారు. పూలే అడుగుజాడల్లో నడిచి ఆయన ద్వారా అక్షరజ్ఞానం పొందిన సావిత్రీబాయి పూలే దేశానికే వెలుగులు అందించారని ఆయన గుర్తు చేశారు. అనేక అవమానాలు ఎదుర్కొంటూ ప్రతి మహిళకు అక్షరాలు నేర్పించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆయన తెలిపారు. ఎంతో మంది వస్తుంటారు పోతుంటారు కానీ అందులో కొందరినే మనం గుర్తుంచు కుంటామని, అలాంటి వారిలో ప్రతి విద్యార్థి ఉండేలా నడుచుకోవాలన్నారు. ఒకప్పుడు లైబ్రరీల్లోని జ్ఞానం లభించేదని, కానీ ఈనాడు సెల్‌ఫోన్‌లో ఎంతో మంచి ఉంటుందని, అలాంటి మంచిని స్వీకరించాలని ఆయన సూచించారు. చరిత్ర తెలుసుకుంటేనే గొప్పవారిగా కీర్తించబడుతామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. తాను సావిత్రీబాయి పూలే స్వగ్రామమైన పూనేకు వెళ్లానని, అక్కడ కొంతమంది వారి చరిత్రను వివరించారని ఆయన తెలిపారు. అయితే ఈనాడు సమాజంలో కులం మతం ప్రబావితం చేస్తుందని, అంబేద్కర్ అందించిన రిజర్వేషన్‌లు లేకపోతే అణగారిన వర్గాలు పైకి వచ్చే అవకాశాలు ఉండవన్నారు. రిజర్వేషన్‌లు అవసరమున్నా కులం మాత్రమే ప్రబావితం చేస్తుందని, సావిత్రీబాయి పూలే ఒక అగ్రకులానికి చెంది ఉంటే సరస్వతీ మాత వచ్చేది కాదని, సరస్వతీ మాత సృష్టించబడిందన్నారు. సావిత్రీబాయి పూలే నిజంగానే చదువులు చెప్పి చదువుల తల్లిగా పేరుపొందిందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఆనాడు అగ్రవర్ణాల్లోని మహిళలకు అక్షరాలు నేర్పించిన ఘనత సావిత్రీబాయి పూలే అని, ఆచారాలు, కట్టుబాట్లను రూపుమాపిన ఘనత కూడా ఆమెదేనని ఆయన తెలిపారు. సావిత్రీబాయి పూలే బీసీ సామాజిక వర్గానికి చెందడం మూలంగానే సరస్వతీ మాత పక్కన లేదని ఆయన అన్నారు. ఈనాడు అంబేద్కర్, పూలే లాంటి గొప్ప మహనీయులు మన కోసం, మన భవిష్యత్ తరాల కోసం ఎన్నో చేశారని, కానీ అన్ని అనుభవిస్తూనే అంబేద్కర్ ఏం చేశాడని అనే వాళ్లు ఉన్నారని అన్నారు. అయినా ఇంకా పది తరాల వరకు అంబేద్కర్, సావిత్రీబాయి పూలేలను మరిచిపోమే ఆస్కారం మాత్రం కనిపించడం లేదన్నారు. పరిపాలించే నాయకుడు ఏ రాజ్యాంగంపై ప్రమాణం చేసి వస్తున్నాడో దాన్ని సరిగ్గా అనుసరించడం లేదనేది వాస్తవమన్నారు. ఈ క్రమంలో ప్రతి విద్యార్థి సావిత్రీ బాయి పూలే గురించి తెలుసుకోవాలని, చరిత్ర చదువాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో అనేక ఏండ్లుగా చరిత్ర కనబడనీయలేదని, మనకు చూపించిన దాంట్లో యాభై శాతం మోసమున్న చరిత్రనే అని ఆయన వివరించారు. మహనీయుల చరిత్ర, వారి ఆశయాలను తెలుసుకుని భవిష్యత్ తరాలకు బాటలు వేయాల్సిన బాద్యత నేటి తరం విద్యార్థులపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

## సంఘసంస్కర్తగా సావిత్రిబాయి పూలే విశేష కృషి

**- బహుజన సేన ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్**

**సూర్య వేములవాడ: 4**



వేములవాడ పట్టణంలో శుక్రవారం బహుజన సేన ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ అనణగారిన వర్గాల మహిళలకు చదువును అందించడం కోసం భారత దేశంలోనే మొదటి పంతులమ్మగా సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సంఘసంస్కర్తగా మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే కీలక పాత్ర వహించిందనే విషయాన్ని గుర్తు చేశారు, చదువును అగ్రవర్ణాలకే అంకితం చేసిన మనువాదుల కుట్రలను తరిమి కొట్టడానికి ఎన్నో అవమానాలను, బాధలను ఎదుర్కొని భారత దేశానికి చదువుల తల్లిగా సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువును అందించిన మహనీయురాలని గుర్తు చేసుకున్నారు. మహనీయుల స్ఫూర్తికి నిదర్శనంగా మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహం వేములవాడ పట్టణంలో లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆవేదన వ్యక్తం చేస్తూ, బహుజన వర్గానికి చెందిన వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మహనీయుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కుటుంబ సభ్యుల మధ్య చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో నేదురి రాజు, బహుజన సేన మహిళా నాయకురాలు జింక గౌతమి, నేదురి పవిత్ర, జింక శివన్యశ్రీ, జింక ఆద్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## తొలితరం మహిళా ఉద్యమాకారిణి సావిత్రిబాయి పూలే

**సూర్య గంభీరావుపేట**

మహాత్మా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను గంభీరావుపేట మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్య క్షుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతి పర్ష హన్మాండ్లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## ఆంగ్లం ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ పరీక్ష

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల ఆంగ్లం ఉపాధ్యాయ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఇఓ కార్యాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం టాలెంట్ ఎలోకేషన్ కాంపిటీషన్ ఒలంపియాడ్ టెస్ట్ రెండు పరీక్షలు నిర్వహించారు. మొదటి టెస్టులో ప్రథమ బహుమతి అనంతారం జై వర్షిత, ద్వితీయ బహుమతి కొయ్యడ అనూష, ఇల్లంతకుంట, తృతీయ బహుమతి నితీష్ కుమార్, రెండవ టెస్టులో ప్రథమ బహుమతి గాలిపల్లి ఆర్ శ్రీనివాస్, పెద్ద లింగాపూర్ స్వాతి, ఇల్లంతకుంటకు తృతీయ బహుమతి జై ప్రణయ్ లు సాధించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు ఐ రెడ్డి, ప్రతీప్ రెడ్డి, టీ నరేందర్ రెడి, ఆర్ రమణారెడ్డి, పద్మలత. కే స్వామి రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు టి మోహన్ రెడ్డి, ఎస్ మల్లేశం, కే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, గంగాధర**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శుక్రవారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం, టిపిసిసి అధ్యక్షుడిని శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధిని సాధించాలని ఆకాంక్షించారు.

## కొత్తపల్లి పోలీసుల కస్టడీలో భూ ఆక్రమణదారుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడమే గాక, బాధితుడి భూమి ఆక్రమణకు పాల్పడ్డ అబ్దుల్ అజీజ్ ను గత నెల 28వ తేదీన అరెస్టు చేసి రిమాండుకు తరలించిన విషయం విధితమే. కేసుకు సంబంధించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను, విచారణ కొరకై, కోర్టు ద్వారా శుక్రవారం(24 గంటల) పోలీసు కస్టడీకి తీసుకున్నామని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపారు. కస్టడీలోకి తీసుకున్న అబ్దుల్ అజీజ్ నుండి మరింత విలువైన సమాచారం సేకరించేందుకుగాను అతని ఇంటిలో సోదాలు నిర్వహించిన కొత్తపల్లి పోలీసులు పలు కీలక డాకుమెంట్లను స్వాధీన పరుచుకున్నారని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను శుక్రవారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పరామర్శించారు. మామిడిపల్లిలో బడు గు శ్రీనివాస్,మరిమడ్ల లో చెందిన బడుగు ఎలాల్ల లచ్చవ్వ,లక్కంలింబవ్వలు మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి,మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,జిల్లా కార్యదర్శి గొట్టే రుక్మిణి,మార్కెట్ డైరెక్టర్లు సాసల మల్లారెడ్డీ,ముత్యాల శ్రీనివాస్ రెడ్డి,స్థానిక నాయకులు ఉన్నారు.

## ఇరుముడి కట్టి శబరిమలక్కు

**సూర్య,చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మాలాధారణ చేసి 41 రోజులు మండల కాలపూజ నిర్వహించిన అయ్యప్ప భక్తులకు స్థానిక మార్కండేయ దేవాలయం లో అయ్యప్ప సేవా సమితి గురుస్వామి మేడిశెట్టి రాజు 12 మంది స్వాములకు ఇరుముడి కట్టగా అయ్యప్ప నామస్మరణతో అయ్యప్ప దీక్షాపరులు శబరి యాత్ర అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరారు. ఈ కార్యక్రమ ంలో గురు స్వాములు దేవుడు మల్లేశం, రాజూరి రవీందర్, పొన్నాల శ్రీని వాసరావు, లింగాల రాజయ్య, కొత్త గణేష్, లింగాల లింగయ్య, మరి లక్ష్మ ణ్, సింగిల్ విండోచైర్మన్ తిప్పని శ్రీనివాస్, నాయకులు చిలుక త్రిభువన్, మొగిలి రవి, మార్త మల్లేశం, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా జింక పవన్

**సూర్య ముస్తాబాద్**

ముస్తాబాద్ నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు ఎన్నికయ్యారు. శుక్రవారం నూతన కార్యవర్గం ఎన్నిక కోసం విలేకరులు అత్యవ సర సమావేశం అయ్యారు. నూతన అధ్యక్షుడిగా జింక పవన్(ఆదాబ్ హైదరాబాద్ పత్రిక) మిగతా 6గురు సభ్యుల తీర్మానంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అనంతరం జింక పవన్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాటు పడుతానని అన్నాడు. ఈఎన్నికకు సహకరించిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికలో సభ్యులుగా మహేష్ (మెట్రో ఈవెనింగ్స్), రమేష్ (మనతెలంగాణ), బాబు (సూర్య), వెంకట్ రెడ్డి(ఆంధ్ర ప్రభ), దినేష్(చురకలు), సంతోష్( తెలంగాణ పత్రిక)లు ఎన్నికయ్యారు.

## గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్‌కు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి అది ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.